


# నంది

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 176 | గురువారం 02 - 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకెళ్లాలి

కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పిలుపు

ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి



## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎపి

తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీకి శంకుస్థాపన

అందుబాటులో నైపుణ్యం కలిగిన మానవ వనరులు

హీరో సంస్థ ఎపికి రావడానికి ప్రత్యేక కృషి చేశా



## ఆధారాలు లేని ఆరోపణలు సహించం..

వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయొద్దని పవన్ హెచ్చరిక

ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు సహించబోమని స్పష్టం

సైబర్ వేధింపుల బాధితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు

ఆధారాలతో ఫిర్యాదు చేస్తే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు



# రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం



రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన

పాదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం

నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు

సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు

మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు

పున్నపువారిపల్లెలో పేదలసేవలో కార్యక్రమంలో చంద్రబాబు

# ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

గతంలో అభివృద్ధిపై చర్చ జరిగేది

బాబు పాలనలో రెడ్‌బుక్ లాకప్ మరణలపై చర్చ

ప్రశ్నించే వారి గొంతులు నొక్కుతున్న ప్రభుత్వం

సాయికృష్ణను హింసించి హత్య చేసి, మాయం చేసినా దిక్కేది

మీడియా సమావేశంలో ప్రభుత్వంపై మండిపడ్డ వైఎస్ జగన్



ఆంధ్రప్రదేశ్‌లో చట్టవ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. గతంలో రాష్ట్ర అభివృద్ధిపై చర్చ జరిగేదని, ఇప్పుడు మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం, పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న లాకప్ మరణాలపై చర్చ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి గొంతులు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విభేదించే స్వరాలను

# ప్రకాశం బ్యారేజ్ నుండి కృష్ణా జలాల నీటి విడుదల

కృష్ణా డెల్టా రైతాంగానికి మేలు చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

13.08 లక్షల ఎకరాల ఆయుకట్టు ద్వారా 30 లక్షల మంది రైతులకు ప్రయోజనం

జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మిశ



రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా డెల్టా కాలువలపై ఆధారపడిన రైతులకు సకాలంలో సాగు నీరు అందించేందుకు సకాలంలో నీటిని విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. కృష్ణా డెల్టా రైతాంగానికి సకాలంలో సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రకాశం బ్యారేజ్‌లోని కృష్ణా ఈస్ట్రన్ మెయిన్ హెడ్ రెగ్యులేటర్ నుంచి బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తూర్పు, పశ్చిమ కాలువలకు 3,200 క్యూసెక్కుల సాగునీటిని అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ తల్లికి పసుపు, కుంకుమ, చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు

## హలో రైతన్న ఛలో ఏలూరు

ఆటోల ప్రచారం యాత్ర ప్రారంభం..



ఈనెల 3,4,5 తేదీల్లో ఏలూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు సందర్భంగా జులై 3న జరుగుతున్న హలో రైతన్న –చలో ఏలూరు కార్యక్రమం విజయవంతం కోసం ఆటోల ప్రచార యాత్రను బుధవారం ప్రారంభించారు. ఏలూరు పవర్ పేట లోని ఉద్దరాజు రాజు రామం భవనం నుండి ప్రారంభమైన యాత్రను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, సీనియర్ నాయకులు కంది విశ్వనాధం రైతు సంఘం జండా ఊపి ప్రారంభించారు.

# ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

-కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు

-రూ. 36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి

-అటవీ సంపద, సాంప్రదాయాల కలబోతగా నిర్మాణం

-వినోదం, ఆరోగ్యం ఒకే చోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు

-రాష్ట్ర వ్యాప్తంగా 18 నగర వనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్



'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా అభివృది

## ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి

శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి

అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



ఆదాయసమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. హెచ్ఎండిఏ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని

# ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

అణచివేస్తున్నారని జగన్ ఆరోపించారు. విజయవాడ సాయికృష్ణ కేసు, క్రాంతికుమార్ ఆత్మహత్య, కర్నూలు గంగమ్మ ఘటన వంటి సంఘటనలు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సాయికృష్ణ కేసును ప్రస్తావిస్తూ, కస్టడీలో ఒక వ్యక్తిని హింసించి హత్య చేసి, ఆధారాలను మాయం చేశారని ఆరోపించారు. కుటుంబ సభ్యులకు కనీసం అస్థికలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైన తర్వాత ప్రభుత్వం వైఖరి మార్చుకుందని, తొలుత బాధితుడిని రౌడీషీటర్‌గా చిత్రీకరించి, తర్వాత కుటుంబాన్ని పిలిచి న్యాయం చేస్తామని చెప్పడం విరుద్ధ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం అమలు కావడం లేదని, బాధితులకు మద్దతు తెలిపిన వారిపైనా విమర్శలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ సాయికృష్ణ కేసులో పోలీసు ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను మాత్రమే బాధ్యులుగా చూపిస్తూ అసలు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. సాయికృష్ణ రిమాండ్ రిపోర్ట్‌ను పరిశీలిస్తే పై అధికారులను ఎలా కాపాడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. సాయికృష్ణను మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి కృష్ణలంక పోలీసులకు అప్పగించారని, దీనికి సంబంధించిన అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా ఉందని జగన్ పేర్కొన్నారు. సాయికృష్ణ తల్లి, బంధువులు సీపీ, డీజీపీకి ఫిర్యాదులు చేసినా స్పందించలేదని, రాష్ట్రంలో వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయాయని ఆరోపించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయని జగన్ అన్నారు. ఒక రిమాండ్ రిపోర్ట్‌లో నెల రోజుల ఫుటేజ్ లేదని, మరో రిపోర్ట్‌లో 18 నెలల ఫుటేజ్ అందుబాటులో లేదని పేర్కొనడం అనుమానాలకు తావిస్తోందన్నారు. క్లౌడ్ సర్వర్లలో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ దానిని ఎందుకు సేకరించలేదని, కాల్ రికార్డులు ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించిన జగన్, సాయికృష్ణ కేసుతో పాటు ఇతర ఘటనల్లోనూ పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ, చట్ట అమలుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రకాశం బ్యారేజ్ నుండి కృష్ణా జలాల నీటి విడుదల

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన 'ఏరువాక పౌర్ణమి' కార్యక్రమానికి కొనసాగింపుగా కృష్ణా డెల్టా రైతులకు సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. కృష్ణా డెల్టా పరిధిలోని సుమారు 13.08 లక్షల ఎకరాల ఆయకట్టు భూములకు దాదాపు 30 లక్షల మంది రైతులకు ఈ నీటి విడుదల ద్వారా సకాలంలో పంటలు వేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలాధార?జలహారతి' కార్యక్రమంలో భాగంగా కాలువల మరమ్మతులు, పూడికతీత పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భూగర్భ జలాల రీఛార్జ్ కు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి నీటి కొరత లేకుండా సకాలంలో సాగునీరు అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ సంకల్పమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. నీటి క్యాలెండర్ ప్రకారం జూలై 1న కృష్ణా డెల్టాకు సాగునీటిని విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. జూలై చివరి నాటికి వరి నాట్లు పూర్తి చేయడం ద్వారా నవంబర్‌లో వచ్చే తుఫానుల ప్రభావం నుంచి పంటలను రక్షించుకోవచ్చన్నారు. కృష్ణా డెల్టా కాలువల పూడికతీత, కట్టల బలపరిచేందుకు ఓ అండ్ ఎం నిధుల కింద రూ. 64 కోట్లు ఖర్చు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా రూ. 425 కోట్లు కేటాయించామని తెలిపారు. ప్రస్తుతం పులిచింతలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ, జూలై లో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించి కృష్ణా డెల్టాకు నీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ.. రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి, నీటి సంరక్షణ, కాలువల అభివృద్ధి వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు శాశ్వత ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 'ఎల్‌నినో' ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని నాయకులు, అధికారులు రైతులకు విజ్ఞప్తి చేయాలన్నారు. అందుబాటులో ఉన్న నీటిని మొదట తాగు నీటి అవసరాలు, అనంతరం సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రానున్న ఖరీఫ్‌లో సమృద్ధిగా పంటలు పండాలని, రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఎస్ఈ జే. గుణకరరావు, సీఈ బి. రాంబాబు, కేసీ డివిజన్ ఈఈ ఆర్. రవికిరణ్, కేఈ డివిజన్ ఈఈ ఆంజనేయ ప్రసాద్, ఇరిగేషన్ అధికారులు ఎల్. కృష్ణ ప్రసాద్, కే. బాబు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పి. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# హలో రైతన్న - ఛలో ఏలూరు

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 3న ఏలూరులో జరుగుతున్న హలో రైతన్న – చలో ఏలూరు కార్యక్రమం సందర్భంగా మధ్యాహ్నం 2 గంటలకు జూట్ మిల్లు సెంటర్ నుండి రైతు మహా ప్రదర్శన అనంతరం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. అన్ని పంటల రైతులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అఖిల భారత రైతు సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అన్ని పంటల రైతులకు కనీస ధరలు రాక నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి మద్దతు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. పొగాకు, ఆక్వా, ఆయిల్ పామ్, కోకో, వరి, కూరగాయలు, పాడి,పౌల్ట్రీ తదితరు అన్ని పంటల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, పంపన రవికుమార్, ఎస్.సాయి కృష్ణ, కోటేశ్వరరావు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం.

కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్ గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, డా. బి.వి.జయనాగేశ్వర రెడ్డి, డా.పార్థసారథి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఐ.టి. అడ్వైజర్ పి. నాగేశ్వరరావు, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవ దళితుల ఎస్సీ రిజర్వేషన్లు తొలగించడం అన్యాయం

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్

### పోలవరం నియోజకవర్గ మాల మహానాడు కార్యవర్గం ఎన్నిక




**ఏలూరు జీలుగుమిల్లి, బ్యూరో చీఫ్ జూలై 1 నంది పత్రిక** జీలుగుమిల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దారా మనోజ్ కుమార్ అధ్యక్షతన మాల మహానాడు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు ఎస్సీ రిజర్వేషన్లు తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయాలు సమంజసం కాదన్నారు. మతం మారినంత మాత్రాన రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ హక్కును



కోల్పోవడం సరికాదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్సీ మాలలకు అన్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమని విమర్శించారు. సమావేశంలో మాల మహానాడు పోలవరం నియోజకవర్గ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా తలారి సతీష్, జీలుగుమిల్లి మండల అధ్యక్షుడిగా గుడెల్లి రవి, జీలుగుమిల్లి యూత్ అధ్యక్షుడిగా దారా మనోజ్ కుమార్ ఎన్నికయ్యారు. దళితులపై జరుగుతున్న దాడులను నాయకులు తీవ్రంగా ఖండించారు. అటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుండె నాగేశ్ బాబు, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ తోర్లపాటి శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మర్రి శామ్యూల్, జిల్లా కార్యదర్శి గారపాటి నానాజీ, డివిజనల్ అధ్యక్షులు పొడపాటి రమేష్, భీమవరం పట్టన అధ్యక్షులు ఉప్పుల ప్రసన్న కుమార్, సింగవరపు మనోజ్ కుమార్, కుమ్మరపల్లి ప్రకాష్, గుడెల్లి లక్ష్మీనారాయణతో పాటు మండల మాల సంఘం నాయకులు, యువజన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎ లా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

## మీ రోజులు దగ్గరపడ్డాయి..అందుకే ఈ విమర్శలు

### నితిన్ నబీపై విమర్శలకు శుక్లా కౌంటర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రేవంత్ ఎగతాళి చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రేమ్ శుక్లా మండిపడ్డారు. 'మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌తో తెలంగాణను పోల్చడంపై తెలంగాణ సీఎంకు స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ నేతల అహంకారం, చంచల రాజకీయం త్వరలోనే కుప్పకూలుతుందని.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాజయం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి అహంకారానికి త్వరలోనే తెరపడనుందన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే ఇప్పుడు కాంగ్రెస్‌కు పడుతుందని ప్రేమ్ శుక్లా హెచ్చరించారు. 'రేవంత్ రెడ్డి.. కళ్లు తెరిచి చూడండి..

# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎపి

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దు తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హీరో సంస్థ తిరుపతికి రావడానికి తాను ప్రత్యేకంగా కృషి చేశానని, మరో రాష్ట్రానికి వెళ్లాల్సిన సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో కొత్త తరం బ్యాటరీ ఆధారిత వాహనాల తయారీ కూడా తిరుపతిలోని హీరో ఎ÷-లాంట్‌లోనే జరగనుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ యువత ప్రతిభావంతులని, ప్రపంచ స్థాయి సాంకేతికతను అందిపుచ్చుకునే సామర్థ్యం వారికి ఉందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా ఇంజినీరింగ్ చదువుకున్న విద్యార్థులు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతాలు, పోర్టులు, రోడ్లు, రైల్వే అనుసంధానం, విద్యుత్, నీటి వనరులు పరిశ్రమలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. త్వరలో దుగ్గరాజుపట్నం పోర్టు, నాలుగు లైన్ల రైల్వే మార్గాలు అందుబాటులోకి రావడంతో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యమని, ఇప్పటికే రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. వీటి ద్వారా సుమారు 10 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఒకసారి ఎంఓయూ కుదిరిన తర్వాత ఆ ప్రాజెక్టు విజయవంతంగా అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌ను 2028 డిసెంబర్‌లోగా ప్రారంభించేలా చర్యలు కొనసాగుతున్నాయని, అమరావతిలో వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటింగ్ తయారీకి సంబంధించిన కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. హీరో సంస్థ మహిళా పోలీసులకు 63 వాహనాలను అందించడం అభినందనీయ మని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే 'పీ4' కార్యక్రమంలో హీరో సంస్థ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తూ, పరిశ్రమ ఉన్న ప్రాంతంలో సామాజిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక సీఈవోను నియమించాలని సూచించారు. మానవ వనరుల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి కీలకమని, లక్షలాది మంది యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!

సోషల్ మీడియా దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఒకరి హక్కులను మరొకరు హరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును స్వాగతిస్తామని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సహించబోమని స్పష్టం చేశారు. మత విశ్వాసాలను దెబ్బతీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని పవన్ అన్నారు. వ్యక్తిగత దూషణలు, చంపేస్తామని బెదిరించడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుందని చెప్పారు. సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. నేరస్థులకు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బాధితులు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రాష్టాభ్రివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారి పాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....'ప్రజలు చూపిస్తూన్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ. 68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ. 2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అని సీఎం అన్నారు. గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. 'గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు... రాష్టాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్ల లోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పటం లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంటప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. 'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. గత పాలకుల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు పారిపోయాయి. ఇప్పుడు కూటమిపై నమ్మకంతో పెట్టుబడి దారులు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి.

# బలపాల పల్లెలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ





**బేతంచెర్ల జులై 1( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి, కొలుములపల్లె స్వర్ణ వార్డు – స్వర్ణ గ్రామం కార్యాలయం వీఆర్వో రాంగోపాల్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్,విలేజ్ సర్వేయర్ మంజునాథ్ లు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి,ప్రజలతో మమేకమయ్యారు.** అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడంతో వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలకు ఆర్థికంగా కొంతమేర ఊరట నిస్తుందన్నారు.ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీఅండ,అనివారన్నారు.ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని,ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని వారు స్పష్టం చేశారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బలపాలపల్లె గ్రామంలోని 227 బూత్ ఇన్చార్జి రాచపోగుల ఈశ్వరయ్య, 226 బూత్ కో కన్వీనర్ మంత్రి గురునాథ్,తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి కోటేశ్వరయ్య,ముద్దవరం శేఖర్ లతో పాటు పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతం చేశారు.

## బేతంచెర్లలో బిజెపి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై అవగాహణ కార్యక్రమం.



**బేతంచెర్ల జులై 1 ( నందిపత్రిక ).** భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ మరియు బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆదేశానుసారం బేతంచెర్ల పట్టణ మరియు మండల బిజెపి అధ్యక్షులు మోహన్ రావు, రమేష్ బాబుల అధ్యక్షతన ఎస్ఐఆర్ పై ప్రజలలో అవగాహణ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి రామ మోహన్ మరియు కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉన్నం మనోహర్ బనగాన పల్లె రూరల్ అధ్యక్షులు హరికృష్ణ హాజరై ఎస్ఐఆర్ పై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపేంద్ర, వేణు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థుల మానసిక పరిణితి పెంచుతాయి.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 1 ( నంది పత్రిక )** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొంటే మానసిక పరిణితి నీ పెంచుతాయని శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మెన్ సుధాకర్ పేర్కొన్నారు.నంద్యాల క్రాంతి నగర్ శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఈ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు గత నెల 30 వ తారీఖున నంద్యాల శ్రీ వివేకానంద ఆడిటోరియం లో ఆంధ్ర చెస్ అసోసియేషన్ , నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన నంద్యాల జిల్లా రాపిడ్, బ్లిట్జ్ చెస్–2026 రాష్ట్రస్థాయి సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరచి బహుమతులను కైవసం చేసుకున్నారు.

–15 విభాగము నందు జ.పవన్ కుమార్ రెడ్డి మొదటి బహుమతిని సాధించగా,

–14 విభాగము నందుూ.హుస్సేన్ మొదటి బహుమతి,

–13 విభాగము నందు ూ.జితేంద్ర రెడ్డి ప్రథమ బహుమతి,ఖ. సంతోష్ ద్వితీయ బహుమతి,

–11 విభాగమునందుజీ. అభిరాం రెడ్డి,ఎ. రియాన్,దీ. దిలీప్ గౌడ్ మరియు జ. అవంతికలు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్ బహుమతులను కైవసం చేసుకున్న విద్యార్థులను మెడల్స్ తో సత్కరించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు విద్యార్థుల మానసిక పరిణతిని పెంచుతాయని, విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమములో విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యాలూరి స్వామి రెడ్డి 113వ జయంతి

**నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (నంది పత్రిక ):** స్వాతంత్ర సమరయోధుడు ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత. తాళపత్ర అవార్డు గ్రహీత కామ్రేడ్ స్వామి రెడ్డి 113 వ జయంతి సందర్భంగా నంద్యాల లోని సిపిఐ కార్యాలయం స్వామి రెడ్డి భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. ఏ శివయ్య యాదవ్.డి. శ్రీనివాసులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమన శ్రీనివాసులు. మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ. సిపిఐ నాయకురాలు. అన్నపూర్ణమ్మ. తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ లు మాట్లాడుతూ నందికొట్కూరు తాలూకాలోని బీరవోలు గ్రామంలో జులై 1వ తేది 1913లో భూస్వామ్య కుటుంబంలో యాలూరు వెంకట్ రెడ్డి శేషమ్మ దంపతులకు జన్మించారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1944లో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు.1945లో నంద్యాలలో రైతులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి 1952 లో జరిగిన ప్రథమ శాసనసభ ఎన్నికలలో నందికొట్కూరు నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రపుల్లా రెడ్డి గెలుపు కోసం విశేష కృషి చేశారు. 1957 నుండి 1960 వరకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా స్వామి రెడ్డి గారు పని చేశారని ఉమ్మడి కర్నూలు జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం నందికొట్కూరు నంద్యాల ఆదోని ఎమ్మిగనూరు పత్తికొండ డోన్ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేస్తూ కార్మికులను కర్ష కులను సంఘటిత పరిచి సమావేశ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించి చేస్తుండే వారని కొనియాడారు.1971లో నంద్యాల 5వ లోకసభ ఎన్నికలలో పెండ కంటి వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్వామి రెడ్డి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసి వారి మధ్య హోరాహోరు పోటీ జరిగింది స్వామి రెడ్డి గారి గెలుస్తారని అందరూ ఊహించారు పోలింగ్ రేపటి రోజు అనగా ధన బలంతో పెండేకంటి. వెంకటసుబ్బయ్య చేతిలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయి ఓటమి చూసి చూశారని 1972వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన స్వతంత్ర రజోత్సవాల సందర్భంగా దేశ ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామర పత్రాన్ని అందుకున్న జిల్లా వాసి సోమిరెడ్డి మొదటివారని కర్నూలు జిల్లా సిపిఐ కార్యదర్శిగా 1969 నుండి 1979 వరకు పనిచేశారు అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు భూస్వామి కుటుంబంలో పుట్టిన తన శేష జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన త్యాగజల్లుడు తాను మరణించిన తన భౌతికయాన్ని తన బంధువుల బంధువులకు అప్పచెప్పవద్దని తన మిత్రుడు నంద్యాల వాసి పుల్లోజురావు సహచరులతో అనేవారని నంద్యాలలో టీచర్లు ఇంట్లో అనారోగ్యానికి గురికాగా కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. 17: 8 :1981 స్వామిరెడ్డి స్వర్గస్తులై పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన సిద్ధాంతకర్త అమరజీవి స్వామి రెడ్డి చిరస్మరణీయులు అని పొగిడారు.నేటి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమకారులు ఆయనను స్మరిస్తూ పోరాటాలు నిర్వహించాలని పై నాయకులు తెలిపారు.



# జిల్లాస్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ పోటీల విజేతలు

**బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ.**

**జిల్లాస్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు**

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మామిళ్ల యుగంధర్ సాయి రోహన్, నీలేష్**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 1 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన జిల్లా స్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ పోటీల విజేతలకు ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం వైస్ చైర్మన్, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ బహుమతి ప్రదానం చేశారు.

జిల్లాస్థాయి విజేతలుగా నిలిచిన వారు నంద్యాల జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన వారు తిరిగి గెలవడానికి, ఓటమి చెందిన వారు భవిష్యత్తు గెలవడానికి నిరంతర సాధన కొనసాగించడం అవసరమన్నారు. వచ్చే నెల 18, 19వ తేదీలలో రామకృష్ణ పిజి కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సీనియర్ చెస్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆ పోటీలలో పాల్గొనే జిల్లా పోటీలు జూలై 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి రాపిడ్ బ్లిట్జ్ చెస్ పోటీల లో పాల్గొనే జిల్లా జట్టు :

రాపిడ్, బ్లిట్జ్ రెండు విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన మామిళ్ళ యుగంధర్, రాపిడ్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచిన సాయి రోహన్, బ్లిట్జ్ విభాగంలో రెండవ స్థానంలో మారబత్తిన నీలేష్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో

ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్, నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు మాలిక్ భాషా, అరుణ్ ,రాజశేఖర్, సురేష్, జానీ, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు, శిక్షకులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తిరుమలనగర్ సమస్యలకు పరిష్కారం చూపండి.. కాలనీ ప్రజల ఆవేదన,,.

**మీ సమస్యలను ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకొనివెళ్లి వెంటనే పరిష్కారం చేస్తాను - మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని మండలం మండగిరి పంచాయతీలో పరిధిలోని తిరుమల నగర్ శంకర మఠం కాలనీలో త్రాగునీరు, డ్రైనేజీలు, కరెంట్,రోడ్ల మరియు కుక్కలు, పందులు మొదలైన సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని శంకర మఠం కాలనీ ప్రజలు వెల్లాల లలితమ్మ దంపతులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేసి ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీ మహిళలు మరియు రిటైర్డ్ ఉద్యోగులు రఘురామయ్య, కృష్ణమూర్తి మొదలైన వారందరూ స్థానిక శంకర మఠం పార్క్ లో చిన్న సమావేశం ఏర్పాటు చేసుకుని వెల్లాల లలితామధుసూనశర్మ దంతతులను ముఖ్య అతిథులుగా పిలుచుకుని సమస్యల తీవ్రతను ఏకరువుపెట్టారు.15రోజులకు ఒకసారి అర్థరాత్రి అరగంట మాత్రమే నీళ్ళు వదులుతారని, డ్రైనేజీలు శుభ్రంచేయడం పంచాయతీ సిబ్బంది మరిచిపోయారని నెలకు ఒకసారి కూడా చెయ్యడం లేదని అలాగే కరెంట్ స్తంభాలకు లైట్లు వెలగడం లేదని, రోడ్లు శుభ్రపరచడం లేదని , పంచాయతీ అధికారులకు, సచివాలయం సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం కలగడంలేదని వాపోయారు.అనేకసార్లు సబ్ కలెక్టర్ గారికి,డిఎల్పీఓ గారికి, పంచాయతీ సెక్రటరీకి వినతి పత్రాలు ఇచ్చిన కనీస స్పందన కూడా రాలేదని.. దయచేసి మీరు ఈ సమస్యలను అన్నింటినీ ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారి దృష్టికి తీసుకువెళ్ళి మా కాలనీలో పర్యటించేలాగా ఒప్పించాలని వెల్లాల దంపతులకు వినతి పత్రముతో కూడా విజ్ఞప్తి చేశారు.సమావేశములో లలితమ్మ మాట్లాడుతూ ఇప్పుడు ఈ సమావేశము నుండి సరాసరి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అన్న గారిని కలిసి మీ కాలనీ సమస్యలను పార్థన్న దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని వీలైనంత త్వరగా ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారు కూడా ప్రజలకోసం పార్థసారథి కార్యక్రమాన్ని మీ కాలనీ నుండి మొదలు పెట్టేలాగా ఎమ్మెల్యే పార్థసారథి అన్నగారిని కోరుతామని హామీ ఇచ్చారు.అనంతరం వెల్లాల లలితామధుసూధశర్మ దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారిని కలిసి కాలనీ వాసులు ఇచ్చిన వినతి పత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్యే పార్థసారథి గారు కూడా తప్పకుండా నాలుగైదు రోజుల్లో తిరుమల నగర్ కాలనీలో పర్యటిస్తానని వెల్లాల దంపతులకు హామీ ఇచ్చారు...

## లబ్ధిదారుల ఇండ్ల వద్దకే పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు...** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం కరివేన గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇండ్ల దగ్గరికి పోయి ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నాడు పేదల సంక్షేమం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ వివరించడం జరిగింది

**కరివేన గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు** కరివేన గ్రామంలో 60 లక్షల వ్యయంతో నూతన అంతర్గత సిసి రోడ్లను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించడం అయినది అదేవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండలరావు దినకర్ అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (నంది పత్రిక ):** యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నంద్యాల 15 వార్డు ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసినట్లు యూఎస్ఎఫ్ఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి తెలిపారు.వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచి, విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు.ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను విరమించి,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు ఎక్స్ కౌన్సిలర్ సాయిరాం రెడ్డి యూఎస్ఎఫ్ఎ నంద్యాల జిల్లా అధ్యక్షుడు జయ సింహ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవానంద, శీను రవి గణేష్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను అందజేశారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ఆర్థిక భరోసాను ఇస్తుందన్నారు..అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలన్నారు ..ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నంద్యాల పార్లమెంటు పరిశీలకులు వల్లభనేని బాలశౌరి




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సమావేశం పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి కర్నూల్ నగరంలోని మెగాసిరి ఫంక్షన్ హాల్ నందు బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ నంద్యాల పార్లమెంట్ పరిశీలకులుగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి , ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీలో వివిధ భాగాల లో పదవీ బాధ్యతల దరఖాస్తు స్వీకరణ నిర్వహిస్తున్నామని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, కార్యకర్తల నుంచి స్వీకరించిన ప్రతి వివరాన్ని పారదర్శకంగా పరిశీలించి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి అందజేస్తామని మధ్యతరగతి యువతి యువకులకు కొత్త తరం రాజకీయంగా ఎదగాలని సంకల్పంతో జనసేన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్ , శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పి బి వి సుబ్బయ్య , జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, పాణ్యం నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూల్ నగరంలోని 36 వార్డులో వార్డు ఇన్చార్జి మల్లెలపుల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మరియు ప్రతినెల ఒకటో తారీకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి పాల్గొని ఇంటింటికి తిరిగి వృద్ధులకు వితంతువులకు విభిన్న ప్రతిభవంతులకు కళాకారులకు మరియు ఇతర సామాన్య ప్రజలందరూ కూడా అర్హులైన వారందరికీ పింఛన్ పంపించడం జరిగింది అదేవిధంగా మల్లెల పుల్లారెడ్డి పార్టీ కోసం అనేక సంవత్సరాల నుండి ఈ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క సమస్యల పైన నిరంతరంగా కృషి చేస్తా ఉన్నారు వారి సేవను గుర్తించి ఎంపి బైరెడ్డి శబరి ప్రత్యేకంగా వారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పేద ప్రజలతోని ముఖాముఖి వారి కష్టసుఖాలను తెలుసుకొని వారికి కావాల్సినటువంటి లెటర్స్ అయితేనే వారి సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు యువ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ మధు సుదన్ తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదాసి కురువ ఎల్లప్ప, శబరి అమ్మ యువసేన నాయకులు సాహిల్ భాష తడకనపల్లె లాలి పెద్దపుచర్ల సంజీవరెడ్డి ఆర్ కోటేశ్వర్ రెడ్డి పి ఆర్ పల్లి మధు0 వెంకటేశ్వర నాయుడు పర్లచిరంజీవి సిమెంట్ షాప్ వెంకటేష్ మౌలాలి ఆచారి కృష్ణారెడ్డి శేషరెడ్డి మొదలగు వారందరు పాల్గొన్నారు

## స్కూల్ బస్సుపై చెట్టు కూలి బాలుడి మృతి..

ముంబైలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. భవిష్యత్తులో గొప్ప క్రికెటర్ కావాలని కలలు కన్న 11 ఏళ్ల బాలుడు, పాఠశాల బస్సుపై భారీ వృక్షం కూలిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ బాలుడికి ఇష్టమైన క్రికెట్ బాల్‌తోనే కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ముంబైలోని చెంబూర్ ప్రాంతంలో ఈ విషాదం చోటుచేసుకుంది. యూనివర్సల్ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న విహాన్ శ్రీవాస్తవ్, మరో 12 మంది విద్యార్థులతో కలిసి స్కూల్ బస్సులో ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మధ్యాహ్నం సమయంలో చెంబూర్‌లోని సుభాష్ నగర్‌లో కురిసిన భారీ వర్షానికి, సుమారు 40 నుంచి 50 ఏళ్ల నాటి రావి చెట్టు వేళ్లతో సహా పెకిలించుకుని వచ్చి బస్సుపై పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన విహాన్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విహాన్ మరణంతో ఆ కుటుంబంలో అంతులేని విషాదం నెలకొంది. తన కుమారుడికి క్రికెట్ అంటే ప్రాణమని గుర్తుచేసుకుంటూ, తల్లి జూహీ ఆ బాలుడి బ్యాట్‌ను పట్టుకుని విలపించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది. విహాన్‌కు క్రికెట్ అంటే అమితమైన ఇష్టమని, అందుకే ఆ బాలుడికి ఇష్టమైన క్రికెట్ బాల్‌తోనే అంత్యక్రియలు నిర్వహించామని ఓ కుటుంబ సభ్యుడు ఆవేదనతో తెలిపారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక కార్పొరేట్ వైద్యం లక్ష్యం.






### నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రిటికల్ కేర్ వైద్యం అందుబాటులోకి తెస్తాం. వైద్య వృత్తి దైవంతో సమానం ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం.

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 1 ( నంది పత్రిక )** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం వైద్యం కోసం అధిక నిధులు వెచ్చించి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వైద్య సేవలకు నిధుల కొరత లేకుండా చూస్తుందని, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అత్యవసర, క్రిటికల్ కేర్ వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నంద్యాల జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు ఆధునిక, కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 50 లక్షలతో ఆధునిక పరికరాల ప్రారంభం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి ఒక్క ఆధునిక పరికరం ఇవ్వలేదని, నిర్లక్ష్యంకు గురైందని, వెనుకబడ్డ ఆసుపత్రికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎక్కువ నిధులు తెచ్చి ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పని చేస్తున్నాం అన్నారు. నంద్యాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో , గెయిల్ ఇండియా లిమిటెడ్,(జూ=) నిధులు, నంద్యాల ఎంపీ నిధులు రూ. 50 లక్షలతో మిత్ర సంస్థ సహకారంతో నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఎంపీ గానే, కాకుండా ఒక డాక్టర్ గా నా జిల్లా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. డాక్టర్లు కూడా కుటుంబాలను త్యాగం చేసి రోగికి మంచి వైద్యం అందించి క్లిష్ట సమయంలో కూడా రోగిని బ్రతికించెందుకే శ్రమిస్తారన్నారు.

ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగితే డాక్టర్ నిర్లక్ష్యం అని దాడులు చేయడం సరికాదన్నారు. వైద్య వృత్తి దైవంతో సమానం అన్నారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా భారీ కేక్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కట్ చేశారు. భారత రత్న డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి సి రాయ్ ) జయంతి, వర్ధంతిని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ప్రతి డాక్టర్ అంకిత భావంతో పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ జిలాని, డిప్యూటీ సూపరెంటెండెంట్ డాక్టర్ చిట్టిబాబు, గైనకాలజిస్టు హెచ్ ఓ డి డాక్టర్. పద్మజా, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ క్రిస్టోఫర్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి. విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# లబ్ధిదారుల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా'





### కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. జూలై మాసానికి సంబంధించి జిల్లాలో అర్హులైన 2,34,252 మంది లబ్ధిదారులకు రూ.102.98 కోట్ల పింఛన్ల సొమ్మును పంపిణీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని మహాత్మా నగర్, ఇందిరమ్మ కట్ట వద్ద లబ్ధిదారులైన రాముడు, రాధమ్మ, అయ్యన్న, విజయ్ కుమార్ లకు వైకల్య పెన్షన్లను.. మరెన్న, మునిస్వాములకు వృద్ధాప్య పెన్షన్లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడారు. ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు? పెన్షన్ డబ్బులను దేనికి వినియోగిస్తున్నారు? ప్రతి నెలా సరైన సమయానికి అందుతుందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పెన్షన్ల పంపిణీలో తొలిరోజే 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఒకవేళ ఏవైనా మిగిలిపోతే రెండో రోజు కల్లా వంద శాతం పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని డిఆర్డిఎ పిడిని ఆదేశించారు.

**ఓటరు జాబితా డిజిటైజేషన్‌ను వేగవంతం చేయాలి**

మహాత్మా నగర్ ఇందిరమ్మ కట్ట సమీపంలోని 59వ పోలింగ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా డిజిటైజేషన్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్ఓ (దీూా) ట్యాబ్‌లో ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిస్ట్రిబ్యూషన్, డిజిటైజేషన్ జరుగుతున్న తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ బాగానే సాగుతోందని, మరింత పురోగతి సాధించి నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి



### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం గోనెగండ్ల మండలం హెచ్.కైరవాడి గ్రామంలోని సచివాలయం -1, 2 ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి పరిధిలో ఉండే ఆయా శాఖల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం లు వారి పరిధిలో ఉండే మహిళలు గర్భం దాల్చినట్లు నిర్ధారణ అయిన వెంటనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి క్రమం తప్పకుండా మానిటర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తీవ్రమైన తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు, మితమైన తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హెచ్.కైరవాడి గ్రామంలో లైవ్ స్టాక్ లోన్లు ఇప్పించేందుకు ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులను బ్యాంక్ కు పంపించారని, అందులో ఎన్ని ఆమోదించారని కలెక్టర్ పశు సంవర్ధక శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సెక్రటేరియట్ సెమెన్ ఎంత చేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ లే ఔట్ లో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ, డిజిటైజేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందని కలెక్టర్ విఆర్ఓ ని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100 శాతం పూర్తయిందా అని కలెక్టర్ వెల్ఫేర్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమాల సమరశీలి..

## కామ్రేడ్ యాలూరి స్వామి రెడ్డి 113వ జయంతి సందర్భంగా నివాళి.

**బేతంచెర్ల జులై 1 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు.స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి కర్నూలు సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యాలూరి స్వామిరెడ్డి 113వ జయంతి సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సీపీఐ నాయకులు భాస్కర్, ఉదయ్, శివ ల ఆధ్వర్యంలో కామ్రేడ్ స్వామి రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదుల కబంద హస్తాలలో శతాబ్దాల తరబడి బానిసత్వంలో మగ్గిపోయిన భరతమాత ఉక్కు సంకెళ్లను తొలగించేందుకు, స్వాతంత్ర్య సమరయోధుల్లో కర్నూలు జిల్లా నందికొట్కూరు ప్రాంతానికి చెందిన ప్రథముడు యాలూరు స్వామి రెడ్డి. నందికొట్కూరు తాలూకా లోని బీరవోలు గ్రామంలో జులై 1వ తేది 1913లో భూస్వామ్య కుటుంబంలో యాలూరు వెంకట్ రెడ్డి, శేషమ్మ దంపతులకు జన్మించారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనే వారు. ఉపన్యాసాలకు 1921 నవంబర్ నెలలో వెల్స్ యువరాజు ఇండియా వచ్చారు.అతని పర్యటనకు వ్యతిరేకంగా జిల్లా బంధు చేయగా అందులో స్వామి రెడ్డి ఉన్నారు.

1928, 1929, సైమన్ కమిషన్ బహిష్కరిస్తూ కర్నూలు మున్సిపాలిటీలో తీర్మానం ఆమోదించి, వాటికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టారు.1931లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయిన ప్రముఖులలో స్వామిరెడ్డి ఒకరు. 1932 లో నాటి కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా సత్యాగ్రహం లో పాల్గొన్నారు. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని 16 నెలలు జైలు శిక్ష అనుభవించారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1944లో పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. 1945లో నంద్యాలలో రైతులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు.1952 లో జరిగిన ప్రథమ శాసనసభ ఎన్నికలలో నందికొట్కూరు నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రపుల్లా రెడ్డి గెలుపు కోసం, విశేష కృషి చేశారు.



1957 నుండి 1960 వరకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా స్వామి రెడ్డి పని చేశారు.జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం నందికొట్కూరు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, డోన్ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేశారు. కార్మికులను, కర్షకులను సంఘటితం చేసి సమావేశపరిచి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారు. 1971లో నంద్యాల 5వ లోకసభ ఎన్నికలలో పెండ కంటి వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా,స్వామి రెడ్డి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసి వారి మధ్య హోరాహోరు పోటీ జరిగింది. స్వామి రెడ్డి గెలుస్తారని అందరూ ఊహించారుకానీ, పోలింగ్ రేపటి రోజు అనగా, ధన బలంతో పెండేకంటి వెంకటసుబ్బయ్య చేతిలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయి ఓటమి చూసి చూశారు. 1972వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య రజోత్సవాల సందర్భంగా దేశ ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామర పత్రాన్ని అందుకున్న జిల్లా వాసి స్వామిరెడ్డి మొదటి వారు.కర్నూలు జిల్లా సిపిఐ కార్యదర్శిగా 1969 నుండి 1979 వరకు పని చేశారు అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా కూడా,తన శేష జీవితాన్ని, ప్రజల కోసం అంకితం చేసిన త్యాగ ధనుడు. తాను మరణించినా తన భౌతికయాన్ని తన బంధువుల బంధువులకు అప్పచెప్ప వద్దని, తన మిత్రుడు నంద్యాల వాసి పుల్లోజురావు సహచరులతో అనేవారు.నంద్యాలలో టీచర్ల ఇంట్లో అనారోగ్యానికి గురి కాగా, కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.17:8:1981న స్వామిరెడ్డి అమరులై, పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన సిద్ధాంతకర్త అమరజీవి స్వామి రెడ్డి చిరస్మరణీయులు అని కొనియాడారు.

# నిరుపేదకు ఆపద్బాంధవుడిగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**నవజాత శిశువు చికిత్సకు ఎల్ ఓ సి ద్వారా రూ. 3,01,192/- లు మంజూరు**

**- ఆపత్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే బుడ్డా రాజన్న**

**నంది పత్రిక ఆత్మకూరు....** కళ్లు కూడా తెరవని ఆ పసికందుకి లోకమేంటో తెలియదు. అమ్మ ఒడిలోని వెచ్చదనాన్ని పూర్తిగా ఆస్వాదించక ముందే, ఆ చిన్నారి ప్రాణం ఊపిరి కోసం కొట్టుమిట్టాడింది. ఆత్మకూరు మండలం నల్లకాలువ గ్రామానికి చెందిన అమరం మనీషా అనే నిరుపేద మహిళకు పుట్టిన నవజాత శిశువు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఈ లోకంలోకి అడుగుపెట్టింది.పుట్టుకతోనే తక్కువ బరువు... దానికి తోడు గుండె, ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో ఆ పసిగుడ్డు శ్వాస తీసుకోవడానికే నరకయాతన అనుభవించింది. నరసరావుపేటలోని లైఫ్ లైన్ హాస్పిటల్ లో కన్నబిడ్డ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది, మెరుగైన చికిత్స కోసం రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబానికి ఏం చేయాలో పాలుపోలేదు. రూపాయి కూడబెట్టే స్తోమత లేక, కళ్లముందే బిడ్డ ప్రాణం విలవిలలాడుతుంటే ఆ తల్లి గుండె పగిలిపోయింది. ఆ కటిక చీకట్లో వారికి ఆశాకిరణంలా శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అండగా నిలిచారు, తమ బిడ్డను బతికించాలంటూ ఆ కుటుంబం తల్లడిల్లుతూ ఆయన్ను ఆశ్రయించగా.. ఆ తల్లి కడుపు కోతను, పసికందు పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే గారు క్షణం కూడా ఆలస్యం చేయకుండా తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ ఎఫ్ ) ద్వారా అత్యవసరంగా వైద్య సహాయం అందేలా చొరవ తీసుకున్నారు. అధికారులతో మాట్లాడి, యుద్ధప్రాతిపదికన ప్రక్రియను పూర్తి చేయించి, శిశువు వైద్య చికిత్స నిమిత్తం ఏకంగా రూ. 3,01,192/- ల ఆర్థిక సహాయాన్ని ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేయించారు.



**కృతజ్ఞతాభావంతో కన్నీటి పర్యంతమైన కుటుంబం:**

ఈ ఆర్థిక సాయం అందడంతో ఆ పసికందుకు మెరుగైన వైద్యం అందుతోంది.

డబ్బు లేక వైద్యం ఆగిపోతుందనే భయం నుండి ఆ తల్లిదండ్రులు బయటపడ్డారు. తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, దేవుడిలా వచ్చి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి ఆ కుటుంబ సభ్యులు చేతులు జోడించి, కన్నీటితో కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# కుల వృత్తుల గుర్తింపు కార్డులపై విజయవాడలో ఉన్నత స్థాయి సమీక్ష





## హాజరైన బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ భీమశంకర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు

**నంది పత్రిక కల్లూరు** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల వృత్తుల గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియపై విజయవాడలోని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం (జులై 1న) కీలక సమావేశం జరిగింది. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) శ్రీ భీమ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ఉన్నత స్థాయి సమీక్షలో ఆరు కుల కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తమ వృత్తులలో కొనసాగుతున్న కార్మికులు, కళాకారులకు అందిస్తున్న గుర్తింపు కార్డుల పురోగతి, వాటి ద్వారా లభించే ప్రయోజనాలు, తదుపరి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ ప్రాధాన్యత కలిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్, రాష్ట్ర శాలివాహన/కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం తదితరులు పాల్గొని తమ వృత్తుల సంక్షేమం, గుర్తింపు కార్డుల పంపిణీపై పలు సూచనలు చేశారు. సాంప్రదాయ వృత్తుల వారికి ప్రభుత్వ పరంగా పూర్తి గుర్తింపు లభించేలా అధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, కర్నూలు రూరల్ మండలం గీతా ముఖర్జీ నగర్‌లో నిర్వహించిన “పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా“ పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌లను పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మరింత



మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కర్నూలు మండల కన్వీనర్ బుర్ర వెంకటేష్ ,జనసేన నాయకులు ఆకేపోగు రాంబాబు.గీతాముకర్జీ నగర్ వార్డ్ నెంబర్ .38 ఇన్‌చార్జ్: జి. సుధీర్, నియాజ్. సూరి, అబ్దుల్లా, షైక్ షా, విజ్జు, చాంద్, కిష్టప్ప గౌడ్, బాలస్వామి, పద్మ. ఎం . శ్రీరాములు,సచివాలయం సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో రాష్ట్రం దేశానికే ఆదర్శం

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 1 నంది పత్రిక** సామాజిక ఫించన్ల పంపిణీలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పది లక్షల కోట్ల రూపాయల అప్పు పెట్టి వెళ్ళినా ఇచ్చిన మాట ప్రకారం నాలుగువేల రూపాయలను టంచన్ గా ప్రతి నెలా ఒకటవ తేది అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన చెప్పారు. 49వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. నెల, నెలా పెన్షన్ టైంకు అందుతున్నదా అని లబ్దిదారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రశ్నించగా సక్రమంగా అందుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. నగరంలో 18 వేల 245 మందికి ప్రతి నెలా 8 కోట్ల 12 లక్షల 95 వేల రూపాయలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన రెండేళ్ళలో ఫించన్ల కోసం 68 వేల 597 కోట్లు వ్యయం చేసిందని ఆయన చెప్పారు. ప్రతి నెలా ఫించన్ల కోసం ప్రభుత్వం 2 వేల 700 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున్నారని ఆయన చెప్పారు. మొదటి తారీఖు సెలవు దినం అయితే ముందు రోజే పెన్షన్స్ అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ను తొలి నెల నుంచే ప్రభుత్వం ఇస్తోందని ఆమె చెప్పారు. నగరంలో 18వేలకు పైగా లబ్దిదారులకు ఉదయం 7 గంటల నుంచే పెన్షన్ సచివాలయ సిబ్బంది అందిస్తున్నారని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి చెప్పారు. డ్రైనేజీ, రోడ్డు సమస్యను స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, మాజీ కార్పోరేటర్ అన్నా అనిత, ఏపీయూఎఫ్ఐడిసి డైరెక్టర్ చందన, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కడపలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వై ఎస్ ఆర్ కడప, బ్యూరో చీఫ్ జూలై 1: నంది పత్రిక** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం కడప నగర పరిధిలోని మరియాపురం1, మరియాపురం2, ఏపీహెచ్‌బీ కాలనీ1, ఏపీహెచ్‌బీ కాలనీ2 స్వర్ణ వార్డు సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల ఓటరు వివరాల నమోదు, దరఖాస్తు ఫారాల పూరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ హెచ్.ఎస్.భావన, కడప ఆర్డీఓ మురళి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన వేడుకలు




**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పి . నాగరాజు యాదవ్ హాజరు కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్ , రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్వి ప్రసాద్ , రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్ , జిల్లా ఐటీడీపీ నాయకులు మంద అఖిల్,జిల్లా టిఎన్ఎస్ఎఫ్ నాయకులు జలీల్,జిల్లా ఐటీడీపి నాయకులు షేక్ సయ్యద్ భాష,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు హనుమంతరాయ చౌదరి, జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షులు రాజుబాలు, రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ అధికార ప్రతినిధి రెడ్డి పోగు బజారన్న,టిడిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్, చలపతి, శిక్షావలి, శంకర్,నాగార్జున చౌదరి,మరియు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది

## నగర స్వచ్ఛతలో వ్యాపారుల పాత్ర కీలకం

**వ్యాపార సంస్థలు పరిశుభ్రత పాటించాలి**

**అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవు**

**నగరపాలక సంస్థ కమీషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర స్వచ్ఛతలో వ్యాపారుల పాత్ర కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. బుధవారం ఆయన షరాఫ్ బజార్, మించిన్ బజార్, ఎర్రబురుజు, ఇందిరమ్మ కట్ట ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్ తప్పనిసరిగా ఉండాలని, వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికే అప్పగించాలని సూచించారు. తమ దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా నగరపాలక సిబ్బందికి అప్పగించాలని సూచించారు. దుకాణాల ముందు చెత్త పేరుకుపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రత నిబంధనలను ప్రతి వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. దుకాణాల వద్ద అపరిశుభ్రత, చెత్త నిల్వలు, డ్రైనేజీల్లో వ్యర్థాల పారవేత వంటి చర్యలు గుర్తిస్తే సంబంధిత వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వచ్ఛమైన నగర నిర్మాణంలో వ్యాపారులు భాగస్వాములై నగరపాలకకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్, ఇంస్పెక్టర్లు వలి, లోకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పెన్షన్లను పెంచడమే కాక ప్రతినెల 1వ తేదీన క్రమము తప్పకుండా ప్రభుత్వ అధికారులే వచ్చి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయడం జరుగుతుందని కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలియజేశారు బుధవారం కర్నూలు నగరంలోని 49 మరియు మూడవ వార్డుల యందు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన పెన్షన్లను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం 3000 రూపాయలు చేస్తానని ఐదు సంవత్సరాల లో విడతల వారీగా పెంచారు అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు

నాయుడు ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయలు, 6000 రూపాయలు 10000 రూపాయలు 15 వేల రూపాయలు పెంచి సంబంధిత పెన్షన్ దారులకు ఒకటవ తేదీన ఉదయం 6 గంటలకే ఇంటింటికి వచ్చి అందించుచున్నారని ఇచ్చిన మాటను నిలుపుకున్న ఏకైక నాయకులు చంద్రబాబు నాయుడు అని గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాలకు 1000 పెంచాడు తప్ప ఏక మొత్తంగా ఒకేసారి మన ప్రభుత్వం పెన్షన్లను పెంచిందని అందువల్ల తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఓటమి ప్రభుత్వానికి రానున్న రోజులలో కూడా మీ సంపూర్ణ సహకారం అందించి 2029 ఎన్నికలలో మరోసారి చంద్రబాబు నాయుడు కి పట్టం కట్టినచో రాష్ట్రంలో అభివృద్ధి యధాతధంగా కొనసాగుతుందని కనుక ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు కి అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి నవీన్, కౌశిక్, చంద్రకాంత్ మరియు ప్రజలు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.



# వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





**నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో**

**నిర్వహించిన తిరుమల పునీత్ ఆసుపత్రి**

**జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరం**

**ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల వైద్యుల సేవలు**

**అభినందనీయం: జిల్లా తెలుగుదేశం పార్టీ**

**ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్.**

**వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులు**

**ప్రజల సేవ కోసం పునరంకితం కావాలి:**

**డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 1 ( నంది పత్రిక )** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి రాయి జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించే జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని మరియు నంద్యాల ప్రధమ ఈఎన్టీ వైద్యులు దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఎ సహకారంతో తిరుమల పునీత్ ఈ ఎన్ టి మరియు స్కిన్ ఆసుపత్రి నిర్వహణలో, రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు పి 4 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత చెవి, ముక్కు, గొంతు, చర్మ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ డాక్టర్ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల వైద్యులు వైద్య శిబిరాలు నిర్వహిస్తూ,దివ్యాంగులకు, దేశ రక్షణలో పనిచేస్తున్న త్రివిధ దళాల ఉద్యోగుల కుటుంబాలకు ఉచిత ఓ పి డి సేవలు అందిస్తూ రాష్ట్రంలోని వైద్యులకు ఆదర్శప్రాయంగా నిలిచారని అభినందించారు. ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైద్య సేవలే కాకుండా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో వైద్యులు ముందు ఉండడం ప్రశంసనీయమన్నారు. వైద్యుల దినోత్సవం వేడుకలలో భాగంగా ఫిరోజ్ కేక్ కట్ చేసి వైద్యులకు అందించారు.ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుమల పునీత్ ఈఎన్టి స్కిన్ ఆసుపత్రి తరపున డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ భార్గవర్ధన రెడ్డి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ విజయబాబు, నంద్యాల మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, వెలాసిటీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ లకు వైద్యుల దినోత్సవ పురస్కారాలు




ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందించి సత్కరించారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యురాలైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ లలిత, ప్రజలు పాల్గొన్నారు.

**విజయవంతమైన వైద్య శిబిరం:** ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనిల్ కుమార్,ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరిత దాదాపు 300 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా లక్ష రూపాయలు విలువచేసే మందులు పంపిణీ చేశారు. 70 మందికి అవసరమైన వినికిడి పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించడం జరిగింది.

# ఘనంగా జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవం



**నంద్యాల సిటీ బ్యూరో జులై 1 ( నంది పత్రిక )** జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలోని డిగ్రీ విద్యార్థిని/విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సభాధ్యక్షులుగా కళాశాల చైర్మన్ డాక్టర్ +. రామకృష్ణారెడ్డి వ్యవహరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నంద్యాల చార్టెడ్ అకౌంటెంట్ పాలూరు గోపికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చార్టెడ్ అకౌంటెంట్ పైన కళాశాల విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ తమ ప్రసంగంలో గోపికృష్ణ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగములో కామర్స్ విభాగం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది, చార్టెడ్ అకౌంటెంట్ వంటి అంశాలు మనకు అవగాహన కలిగి ఉంటే జనరల్ మేనేజ్మెంట్ తో పాటు వ్యాపారం తదితర అంశాలలో చార్టెడ్ అకౌంటెంట్ ప్రాధాన్యత ఎంతో ఉంది, ఈ మధ్యకాలంలో జీఎస్టీ అనేది వింటూ ఉన్నాము జీఎస్టీ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి జిఎస్టిని వసూలు చేయడం వలన రాష్ట్రాలు, దేశము ఎంతో అభివృద్ధి చెందుతూ ఉన్నాయి, కాబట్టి కళాశాల విద్యార్థులు డిగ్రీ తర్వాత సిఏ చదవటానికి ఆసక్తిని చూపించాలి అందరూ చాలా కష్టం అనుకుంటారు కానీ కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని అవగాహన కలిగిస్తూ విద్యార్థులు అడిగిన అనేక సందేహాలకు నివృత్తి చేస్తూ తమ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో కామర్స్ విభాగం చాలా ప్రాధాన్యత ఉన్న విభాగమని ప్రతి సంవత్సరము 300 పైన విద్యార్థులు కామర్స్ విభాగంలో చేరుతున్నారని కాబట్టి స్టూడెంట్స్ కు, సమాజానికి, దేశానికి ఎంతో ఉపయోగపడే సబ్జెక్టు కామర్స్ అని చెప్పారు, ఇట్లాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు కలిగించాలనే ఉద్దేశంతో ఈరోజు చార్టెడ్ అకౌంటెంట్ డే ను జరుపుతూ ఉన్నామని ఇప్పుడు జాతీయ విద్యా విధానంలో అనేక మార్పులు వచ్చాయని విద్యార్థులు అది గ్రహించాలని అన్నారు, మనకు వేదాలలో అన్ని శాస్త్రాలతో పాటు కామర్స్ శాస్త్రాలు సమాచారం కూడా ఉంది అని చెప్పారు కౌటిల్యుని అర్థశాస్త్రం వాడికి అంశాలు రాజుల కాలంలో ధనాగారం కోషాగారం ఇందుకు నిదర్శనం అని అన్నారు. వీటిని నిజమైన తదితరు అంశాలు ప్రాచీన భారతీయ సంస్కృతిలో రాజ్య పాలనలో కోశాగారము ఎలా నిర్వహించాలి అనే అంశాలు ఎంతో శాస్త్రీయంగా ఉన్నాయని నేడు కామర్స్ వాటి నుండి వచ్చిందని తెలియజేశారు. కాబట్టి విద్యార్థులు డిగ్రీ తర్వాత సిఏ వంటి కోర్సులు చదివి ఉన్నతమైన స్థానంలోకి రావాలని తమ కళాశాల పూర్వ విద్యార్థి పాలూరు గోపికృష్ణ ఈరోజు నంద్యాల పట్టణంలో గొప్ప చార్టెడ్ అకౌంటెంట్గా ఉంటూ మంచి ఆదరణ పొందుతూ ఉన్నత స్థానంలో ఉన్నారని ఇది తమకు సంతోషాన్ని కలిగిస్తుందని అలాగే విద్యార్థులైన మీరు ఉన్నతమైన చదువులు చదివి గొప్పగా ఎదగాలని మీరు కూడా ఇలాగా ముఖ్య అతిథులుగా కళాశాలకు రావాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య మాట్లాడుతూ కామర్స్ విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు అవగాహన ఏర్పరచుకొని స్ఫూర్తిని పొందాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి అయిన పాలూరు గోపికృష్ణను కళాశాల యాజమాన్యం కామర్స్ విభాగం వారు శాలువా మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ డి.పుల్లయ్య, సత్యనారాయణ, మస్తాన్, శేఖర్, మద్దిలేటి, బాలచంద్రుడు, డాక్టర్ లలితా సరస్వతి మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు, జాతీయ గీతంతో కార్యక్రమము ముగిసింది.

# ఆళ్లగడ్డ నియోజకవర్గ సిరివెళ్ల మెట్ట వద్ద ఘనంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి అన్న గారి జన్మదిన వేడుకలు.

**పెద్ద ఎత్తున పాల్గొన్న**

**ఇరిగెల అభిమానులు**

**- ఘనంగా జననేత ఇరిగెల సూర్య**

**నారాయణ రెడ్డి గారి జన్మదిన వేడుకలు**

**సిరివెళ్ల (నంది పత్రిక)** శిరివెళ్ళలోని జనసేన పార్టీ కార్యాలయంలో జననేత ఆళ్లగడ్డ ముద్దు బిడ్డ జనసేన పార్టీ నాయకులు శ్రీ ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి గారి జన్మ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి కేక్ కటింగ్ చేశారు. శిరివెళ్ళ మండల ఇరిగెల అభిమానులు ఏర్పాట్లు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని మాట్లాడుతూ గౌ శ్రీ ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి గారు వీరి కుటుంబం చల్లగా ఉండాలని దేవుని ప్రార్దించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో ఇంకా ఎక్కువగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోటపాడు మాజీ సర్పంచ్ = ఓబుళా కొండా రెడ్డి, ఖ తేజోనాధ్(తేజ), పఠాన్ ఇబ్రహీం ఖాన్, , తలారి పెద్ద బాలయ్య,



బండెద్దుల ఖాదర్, హుస్సేన్ పీరా, పెసరాయి చాంద్ బాషా, పోల నాగరాజు శెట్టి, సి మధు, , ముల్లా అక్బర్ బాషా,ఆదిల్, కరణం రామ నారాయణ రావు, దాదా ఖలందర్, లష్కరీ ఖాదర్,పల్లె సాగర్, చిన్న బాలయ్య, సుబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

**విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలి**

**రాష్ట్రంలో ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుకై విద్యార్థులు నడుం బిగించాలి**

**నీట్ పేపర్ లీకేజ్ కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**కర్నూల్ టిజిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం**

**ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు కర్నూల్ పట్టణంలో టీజీఆర్ ఫంక్షన్ హాల్ లో జులై 1 నుంచి 4వ తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా తరగతుల ప్రారంభ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతుల ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులుజి. ఈశ్వరయ్య ప్రసంగించారు.. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్,మజ్జి రాష్ట్ర నాయకులు గిడ్డయ్య, ఆవుల శేఖర్, లెనిన్ బాబు, మునెప్ప, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ యుగంధర్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాల పైన ఈ రాష్ట్రంలో ఉన్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం డబ్బులు ఇంజన్ సర్కార్ అంటూ విద్యార్థులకు అనేక హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగా సమస్యలు అమలు పరచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యను పూర్తిగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో కాషాయీకరణ వైపు తీసుకు వెళ్లేందుకు కుట్ర పనుకుందని దాన్ని తరిమికొట్టేందుకు విద్యార్థులు కంకణ బద్ధులై పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. దేశంలో వైద్య విద్యకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష ఇప్పటికీ రెండవసారి లీకేజ్ కావడం కేంద్ర ఆధీనంలో నడిచే ప్రవేశ పరీక్షలు దాదాపు 48 కి పైగా పేపర్ లీకేజీలు జరుగుతున్నప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ ఎందుకు తప్పించలేదని కేంద్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో నడుస్తున్న ఎన్ టి ఏ సంస్థ నిర్వహిస్తున్న నీట్ పేపర్ లీకేజ్ జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు నీ ప్రవేశ పరీక్ష రాశారు కానీ మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రిగాని విద్యాశాఖ మంత్రిగాని నీట్ పేపర్ లీకేజ్ అంశం పైన ఏ మాత్రం కూడా మాట్లాడడం లేదు అంటే ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం లేదా అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల్లోకానికి అధికారంలోకి రాకముందు హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగా సమస్యలను గాలికి వదిలేసిందని. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతా ఉన్నా నేటికీ తూతూ మంత్రంగా విడుదల చేస్తున్నారు కానీ అవి విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని మండిపడ్డారు. ఉన్నత చదువుకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆ అంశం పైన విద్యాశాఖ మంత్రి నోరు మెదపలేదని మండిపడ్డారు.. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు .. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా మాఫియా పెరిగి పోతున్నప్పటికీ దాన్ని అరికట్టడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తిగా వైఫల్యం చెందారని పేర్కొన్నారు తమ పార్టీ ఆధీనంలోనే నడుస్తున్నటువంటి పెద్ద పెద్ద కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నప్పటికీ వాటిపైన చర్యలు తీసుకోవడానికి కింద స్థాయిలో ఉన్నటువంటి అధికారులు బంబులెత్తిపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నాలుగు రోజులలో శిక్షణ తరగతులలో విద్యార్థులు నేర్చుకొని అనంతరం రాష్ట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా సర్ జి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ షాబీర్ భాష ఫణీంద్ర మస్తాన్ కుల్లాయిస్వామి సాయికుమార్ నాగభూషణం కోటేశ్వరరావు చలపతి ఏఐవైఎఫ్ మహా రాష్ట్ర సహాయ కార్యదర్శిలు శ్రీనివాసులు, నాగరాముడు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి నగర కార్యదర్శి భారతి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి సి మహేష్, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న జిల్లా ఆఫీస్ బేరర్స్ రంగసామి, వీరేష్ థామస్, శరత్ కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు అభిషేక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు



## జూలై 4వ తేదీన ఎమ్మిగనూరు లో సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య**



**కర్నూలు సిటీ నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కర్నూలు జిల్లా జనరల్ బాడీ సమావేశం జూలై 4వ తేదీన ఎమ్మినూరు పట్టణంలో జరుగుతుందని,ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కె. రామాంజనేయులు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఆవుల శేఖర్ పాల్గొంటారని ఈ సమావేశంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు మండలాల కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు,శాఖ కార్యదర్శుల, సహాయ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత జిల్లా జిల్లాలో అనేకమార్లు పర్యటించినప్పుడు అభివృద్ధికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన జిల్లాకు ఒరిగిందేమీ లేదని పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి ఉంద్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, గురురాఘవేంద్ర ప్రాజెక్టు, హంద్రీనీవా రిజర్వాయర్ల ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి చేయుటకు నిధులు కేటాయింపులు చేయకపోవడంతో జిల్లా మరింత వెనుకబాటు గురవుతున్నదని పశ్చిమ ప్రాంతంలో వలసల పరంపర కొనసాగుతున్నదని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దీని కారణంగా జిల్లా మరింత వెనుకబాటు గురవుతున్నదని తక్షణమే సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని, జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా సమగ్రాభివృద్ధికి 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, అనేక అంశాలపై ఈ సమావేశంలో చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందిస్తామని బి.గిడ్డయ్య తెలియజేశారు.

## ఎరువులపై రైతులు ఆందోళన చెందవద్దు

**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**కొత్తపల్లి – నంది పత్రిక :** రైతులకు సరిపడ ఎరువులను అందిస్తామని ఎరువులపై ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సూర్య అన్నారు బుధవారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎరువులు పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొని యూరియా, డి ఎ పి ఎరువులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మండలం పరిధిలో అన్ని గ్రామాల రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తామని వెల్లడించారు. యాప్ ద్వారా వినియోగించు విధానం తెలుసుకున్నారు. రైతులు యాప్ ద్వారా ఎరువులు తీసుకోవాలి అని సూచించారు సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉంటాయి. కావున రైతులు వర్షాధార పంటలు కి మొగ్గు చూపాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి, తాహాసిల్దార్ ఉమారాణ, మండల వ్యవసా అధికారినీ అమ్మిరున్నిసా బేగం,రైతు సేవ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు సిటీ నంది పత్రిక** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కోడుమూరు మండల కేంద్రంలోని తేరు బజార్ కాలనీలో పర్యటించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నమోదు పై కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోడుమూరు మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ ఎంత శాతం నమోదైందని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్వో చేస్తున్న పనితీరును కలెక్టర్ పరిశీలించి ఎన్యూమరేషన్ ఫామ్ లో కుటుంబ సభ్యుల చేరికలు ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కోడుమూరు మండల తహసిల్దార్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ‘ఎస్ఐఆర్’ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పెండింగ్లో ఉంచొద్దు**

**ఒకేదఫాలోఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**రోజువారీ లక్ష్యాలతో వేగం పెంచాలి**

**కర్నూలు నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) విధుల్లో బిఎల్వోలు పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. బుధవారం 216 పోలింగ్ బూత్ పరిధిలో ఛత్రీబాగ్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేయాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచొద్దని బిఎల్వోలకు సూచించారు. ప్రతి కుటుంబం వద్దకు తప్పనిసరిగా వెళ్ళాలని, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎన్యూమరేషన్ ఫాంలను పూరించాలని పేర్కొన్నారు. ఒకే దఫాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, అవసరమైతే అదనపు సమయాన్ని కేటాయించి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనుల పురోగతిని నమోదు చేసుకోవాలని, రోజువారీ పనితీరును సమీక్షించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.



## పెన్షన్లు పంపిణీ చేసిన కోటపాడు టిడిపి నేతలు

**టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి.**



**శిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మంత్రి నారా లోకేష్ గారు విడుదల చేసిన సామాజిక పెన్షన్లను నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు కల్లూరీ శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి సూచనల మేరకు ఈరోజు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పెన్షన్లు అవ్వ తాతలకు అక్కా చెల్లెమ్మలకు వితంతువులకు వికలాంగులకు వైద్య ఖర్చులకు ఇతర ఖర్చులకు భరోసాగా నిలుస్తున్నదని శకుంతలమ్మ అన్నారు.

## కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి భారీగా తరలివచ్చిన అభిమానులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద అంగరంగ వైభవంగా కొనసాగింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఉదయం నుంచే ఆమె నివాసం వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి రాకతో పరిసర ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. పూలమాలలు, శాలువాలతో ఘన సన్మానం చేయడంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. “హ్యాపీ బర్త్‌డే ఆది కృష్ణమ్మ అక్క“ అంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆది కృష్ణమ్మ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆమెకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భవిష్యత్తులో రాజకీయంగా ఇంకా పైకి ఎదగాలని మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఆమె నివాసం సందర్శకులతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని తలపించింది.

## తల్లి జన్మనిస్తుంది... రక్తదాత పునర్జన్మనిస్తాడు

**మాజీ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కామినేనిపల్లె లో ఘనంగా రక్తదాన శిబిరం**



**సిరివెళ్ల (నంది పత్రిక)** “తల్లి జన్మనిస్తుంది... రక్తదాత పునర్జన్మనిస్తాడు“ అనే మహోన్నత సందేశంతో సిరివెళ్ల మండల పరిధిలోని కామినేనిపల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి అభిమానులు మాట్లాడుతూ,మాజీ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డికి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు చేకూరాలని, సకల దేవతల అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని, సమాజ సేవలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. తలసేమియా చిన్నారులు,గర్భిణీ మహిళలు,అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన బాధితులకు సకాలంలో రక్తం అందించాలనే లక్ష్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ యువత పెద్ద సంఖ్యలో స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే అదృష్టం లభిస్తుందని,ప్రతి ఆరోగ్యవంతుడు మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సమాజంలో రక్త కొరతను నివారించడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, అప్పపోగు ఈశ్వర్,మహేంద్ర, వెంకటరామిరెడ్డి,ఆనంద రెడ్డి, ఉదయ్ కిరణ్,కోటపాడు మధు, చాందు తదితరులతో పాటు నరసింహారెడ్డి అభిమానులు,గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతల సేవాభావాన్ని గ్రామస్థులు అభినందిస్తూ,జన్మదిన వేడుకలను సామాజిక సేవతో ముడిపెట్టి నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# 9న బనగానపల్లె లో ముఖ్యమంత్రి పర్యటన

### ఉన్నత అధికారులతో స్థల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



**బనగానపల్లె జులై 1నందిపత్రిక** జులై 9న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె లో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపారు . ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర మంత్రి బీసి జనార్దన్ రెడ్డి జిల్లా ఉన్నత అధికారులు కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ తో బహిరంగ సభకు స్థల ఏర్పాట్లను పరిశీలించారు. సాధారణ ఎన్నికల అనంతరం తొలిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బనగానపల్లె కు రానున్న నేపథ్యంలో భారీగా తరలివచ్చే ప్రజానీకానికి అనుగుణంగా చేయాల్సిన ఏర్పాట్లపై మంత్రి జనార్దన్ రెడ్డి అధికారులతో చర్చించారు.ప్రజా వేదిక, హెలిపాడ్, ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై జిల్లా యంత్రాంగంకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం బనగానపల్లెలో నూతన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను తనిఖీ చేసిన మంత్రి, కలెక్టర్.ప్రస్తుత ఆర్డీవో (పాత ఎమ్మార్వో) కార్యాలయ పునరుద్ధరణ పనులను పరిశీలించారు.తహసీల్దార్ కార్యాలయ పరిసరాల్లో ఉన్న ఆర్బికే సెంటర్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను వారు పరిశీలించారు.

## కర్నూలు జీజీహెచ్ నుంచి తొలగించిన పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది: వైయస్ జగన్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (జీజీహెచ్) అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమను కొత్త కాంట్రాక్టర్ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తొలగించడంతో తమ కుటుంబాలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.కూటమి ప్రభుత్వ హయాంలో కర్నూలు జీజీహెచ్‌లో శానిటేషన్ పనుల కాంట్రాక్ట్‌ను పద్మావతి హాస్పిటాలిటీ ఏజెన్సీకి అప్పగించిన అనంతరం, ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమను అకస్మాత్తుగా ఉద్యోగాల నుంచి తొలగించారని కార్మికులు తెలిపారు. దీంతో తమ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ, తమకు న్యాయం చేయాలని వైయస్ జగన్‌ను కోరారు.వారి సమస్యలను ఓపికగా విన్న వైయస్ జగన్, ఉద్యోగాలు కోల్పోయిన పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వారి ఉద్యోగాల పరిరక్షణ కోసం అవసరమైన న్యాయపరమైన సహాయాన్ని పార్టీ లీగల్ సెల్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ అన్ని విధాలా తోడుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు.

### అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు. వ్యవసాయ శాఖ అధికారుల హెచ్చరిక





**వెలుగోడు, జులై 01 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని 'మన గ్రోమోర్' మరియు 'శ్రీ శ్రీనివాస అగ్రో కెమికల్స్' డీలర్ల షాపులను ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీఏ (సాయిల్ కన్జర్వేషన్ – డోన్) సి. సురేష్, ఆత్మకూరు ఏడీఏ (ఇంచార్జి) కె. హేమలత, వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు దుకాణాల్లోని యూరియా, డీఏపీ నిల్వలను, వాటిని ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు, ఫిజికల్ బ్యాలెన్స్ (అసలు నిల్వలు), డీబీటీ రికార్డులను తనిఖీ చేశారు.రైతులతో మాట్లాడిన అధికారులు:ఎరువుల విక్రయాలపై ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారా లేదా అని దుకాణాల వద్ద ఉన్న రైతులతో అధికారులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేయడానికైనా వెనకాడబోమని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సేవలు అందించాలని డీలర్లకు స్పష్టం చేశారు.

## 15 వందల లీటర్ల వాటర్ ట్యాంక్ ఉచితంగా అందజేత.

**బేతంచెర్ల జులై 1 ( నందిపత్రిక ).** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాచమడుగు మల్లికార్జున పుట్టినరోజు సందర్భంగా, శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలకు 15వందల లీటర్ల సామర్థ్యం గల లీటర్ల వాటర్ ట్యాంకును, సరస్వతి శిశుమందిర్ కార్యదర్శి పుల్లారెడ్డికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు విష్ణుమోహన్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందగడ్డల జనార్దన్, భీమిశెట్టి రాజేంద్ర కుమార్, పసుపుల మనోహర్, అనిల్,సతీష్,స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు మెడికల్ కళాశాలకు జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే నుంచి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు




**కర్నూలు సిటీ నంది పత్రిక** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వినోద్ తావ్డే కర్నూలు మెడికల్ కళాశాలకు ప్రత్యేక అభినందనల లేఖను పంపించారు.దేశ ఆరోగ్య సంరక్షణకు సేవలందించే వైద్యులతో పాటు, భావి వైద్యులను తీర్చిదిద్దుతున్న వైద్య కళాశాలలు, అధ్యాపకుల సేవలు కూడా ఎంతో గొప్పవని ఆయన లేఖలో పేర్కొన్నారు. రోగులకు వైద్యం అందిస్తూనే, తదుపరి తరం వైద్యులను తీర్చిదిద్దే ద్వంద్వ బాధ్యతను కర్నూలు మెడికల్ కళాశాల సమర్థవంతంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించిన "స్వస్థ భారత్" నిర్మాణంలో వైద్యులు, వైద్య విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, కర్నూలు మెడికల్ కళాశాల నుంచి బయటకు వచ్చే ప్రతి వైద్యుడు ఆ లక్ష్య సాధనకు ప్రతీకగా నిలుస్తున్నారని వినోద్ తావ్డే తన సందేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులకు ఆయన వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని సంవత్సరాలు దేశ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## డా.బి. సి.రాయ్ గొప్ప వైద్యుడు, సమర్ధ ప్రజా పాలకుడు కూడా అడిషనల్ డీఎంఇలు డా. కె. చిట్టి నరసమ్మ,డా. కె. వెంకటేశ్వర్లు




**కర్నూల్ సిటీ నందిపత్రిక** వైద్యరంగం ప్రజారోగ్యం విద్య ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ బి సి రాయ్ గొప్ప ప్రజా వైద్యుడిగా మాత్రమే కాకుండా విద్యారంగం ప్రజాసేవలో ముఖ్యమంత్రిగా బెంగాల్ కు దాదాపు 14 సం ముఖ్యమంత్రి గా కూడా పనిచేశారని అడిషనల్ డీఎంఏలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ & సూపర్డెంట్లు డాక్టర్ కె చిట్టి నరసమ్మ, డాక్టర్ కె వెంకటేశ్వర్లు అన్నారు. డా.బి. సి రాయ్ జన్మ దినం ను పురస్కరించుకొని జూన్ 1 వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రకటించిన సందర్భంగా కర్నూల్ మెడికల్ కాలేజీ యందు కౌన్సిల్ హాల్ యందు కాలేజీ లోని అన్ని విభాగాలు అధిపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు విజ్ఞానానికి మానవత్వానికి మధ్య వారధి లాంటి వారని తెలిపారు వైద్యులు తన విజ్ఞానంతో రోగాన్ని నయం చేస్తారని అదే హ్యూమానిటీ తో అతని మానసిక స్థితిని మెరుగు పరుస్తారని తద్వారా వైద్యంలో ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. జనన మరణ దినాలు రెండు కూడా జూలై 1 కావడం అరుదైన సంఘటన అని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ లో ఉన్న బి.సి. రాయ్ విగ్రహానికి ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద, కమ్యూనిటీ మెడిషన్ వైద్యులు పూలమాల వేసి స్మరించు కోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. సి.ఎస్. కే. ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ లు డా. హరి చరణ్, డా. శ్రీరాములు, డా. సింధియా శుభప్రద, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సేవాపథంలో జీఎన్ఆర్ అధినేత డాక్టర్ జి. నాగేశ్వరయ్య







### వైద్యో నారాయణో హరిః శ్లోకానికి సార్థకత చేకూర్చాలి
### వైద్యుల దినోత్సవం వేళ ఘనంగా ఆసుపత్రి అధినేత జన్మదిన వేడుకలు
### రోగులకు పండ్లు, ఫలహారాల పంపిణీ;
### సేవా కార్యక్రమాల్లో మెరిసిన సిబ్బంది

**నంది పత్రిక కల్లూరు** సమాజంలో వైద్యుడి స్థానం అత్యున్నతమైనదని, రోగులు మనపై ఉంచే నమ్మకమే వైద్యుడికి అసలైన శ్రీరామరక్ష అని కర్నూలు ప్రముఖ జీఎన్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి. నాగేశ్వరయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) మరియు డాక్టర్ జి. నాగేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో వేడుకలను అత్యంత వైభవంగా, సేవాభావంతో నిర్వహించారు. హాస్పిటల్ మెయింటెనెన్స్ ఇంచార్జ్ కుమార్ (కుమార్) ఆధ్వర్యంలో సిబ్బంది అంతా కలిసి ఈ వేడుకలను ఒక పండుగలా జరిపారు.ఈ సందర్భంగా మానవత్వమే పరమావధిగా ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు సిబ్బంది అందరూ కలిసి పండ్లు, బ్రెడ్డు మరియు ఫలహారాలను పంపిణీ చేసి పెద్దమనసు చాటుకున్నారు. కనిపించే దేవుళ్లు వైద్యులు: డాక్టర్ జి. నాగేశ్వరయ్య ఈ సందర్భంగా సమాజంలోని వైద్య లోకానికి 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ జి. నాగేశ్వరయ్య మాట్లాడారు. "కనిపించని దేవుడి కంటే, కళ్లముందు కనిపిస్తూ ప్రాణాలు నిలిపే వైద్యులను ప్రజలు దైవసమానులుగా నమ్ముతారు. ఆ నమ్మకానికి ఏమాత్రం భంగం కలగకుండా న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క వైద్యుడి పైనా ఉంది. ఇక్కడికి వచ్చే రోగులంతా త్వరగా కోలుకుని, ఆరోగ్యంగా, నవ్వుతూ ఇళ్లకు వెళ్లడమే మాకు నిజమైన సంతోషం, సంతృప్తి" అని ఆయన ఆకాంక్షించారు. అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

**పేదల వైద్యానికి నా వంతు సాయం: కుమార్**ఆసుపత్రి మెయింటెనెన్స్ ఇంచార్జ్ కుమార్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిని సేవగా భావించే తన గురువుగారైన డాక్టర్ నాగేశ్వరయ్య గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. వారి కుటుంబమంతా వైద్య సేవలోనే తరిస్తోందని కొనియాడారు. పేదలకు వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలలో తానూ ఒక భాగస్వామిని కావడం పూర్వజన్మ సుకృతమని హర్షం వ్యక్తం చేశారు.

**నిరంతర సామాజిక సేవా పథంలో..**

కేవలం వైద్య సేవలకు మాత్రమే పరిమితం కాకుండా, సామాజిక సేవా రంగంలోనూ డాక్టర్ నాగేశ్వరయ్య అగ్రగామిగా నిలుస్తున్నారు. సమాజ హితం కోసం అనాథ పిల్లలకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేయడం, అదేవిధంగా ప్రతి ఏటా శ్రీశైలం వెళ్లే శివభక్తుల కోసం ఉచితంగా మెడికల్ క్యాంప్‌లు (వైద్య సేవలు, ఔషధాల సరఫరా) ఏర్పాటు చేస్తూ నిరుపేదల పాలిట ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారని కొనియాడారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ ఘన వేడుకల్లో జీఎన్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి. నాగేశ్వరయ్యతో పాటు ఆయన సతీమణి, జీఎన్ఆర్ హాస్పిటల్ సొసైటీ చైర్మన్ లక్ష్మీదేవి, డాక్టర్ కౌశిక్ కృష్ణ, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ కావ్య, డాక్టర్ చందన, మేనేజర్ శివ, డాక్టర్ నాగేంద్ర, ల్యాబ్ ఇంచార్జ్ నరసింహ, కుమార్, ఆర్ఎంపీ శ్రీనివాసులు, అశోక్ మెడికల్స్, మహబూబ్ భాషా, రాము, రేణుక, భాస్కర్ మరియు హాస్పిటల్ నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న జిల్లా పరిషత్ హైస్కూల్ క్లర్కులు ప్రధానోపాధ్యాయులు.




### ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ లో పేర్లు ఆధార్ కార్డు నెంబర్లు తప్పు తడుకలుగా నమోదు.
### 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లటానికి ముప్పు తిప్పలు.
### ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

జిల్లా పరిషత్ హై స్కూల్ క్లర్కులను ప్రధానోపాధ్యాయులను తప్పుగా వ్రాసినారని ప్రశ్నిస్తే... ఎవరికి చెప్పుకుంటారో మీ ఇష్టం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వైనం. రాష్ట్ర కూటమి ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యకు పెద్దపీట చేశారు. అయినప్పటికీ అందుకు భిన్నంగా హైస్కూల్లో క్లర్కులు ప్రధానోపాధ్యాయులు నడుచుకున్న తీరు విద్యార్థుల తల్లిదండ్రులను కొంత ఆవేదన గురి చేస్తుందని చెప్పవచ్చు.నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని కొన్ని జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ల కోసం క్లర్కులు ప్రధానోపాధ్యాయుల దగ్గరికి వెళితే టీసీలు రాయకుండా పదేపదే తిప్పుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. పదో తరగతి పాస్ అయి ఉన్నత విద్య అభ్యసించడానికి అడ్మిషన్లు పొందాలంటే విద్యార్థులు నానా అగసాట్లు పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. జిల్లా పరిషత్ హైస్కూల్లో క్లర్కులు విద్యార్థుల పేర్లు ఆధార్ నంబర్లు తప్పుగా వ్రాయటంతో విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సుధీర్ఘ ప్రాంతాలకు వెళ్లి ఇంటి దారి పట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం నెలకొంది అని చెప్పవచ్చు. టీసీలలో తప్పుగా పేర్లు ఆధార్ కార్డులు రాశారని క్లర్కులను ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా తప్పుగా నమోదు చేస్తే జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామంటే మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. ఓ హైస్కూల్ క్లర్కు టిసిలో ఆధార్ నంబర్ పేరు తప్పుగా రాయడంతో ఉన్నత చదువుల కోసం ఇంటర్వ్యూ కి వెళ్లి విద్యార్థులు తిరిగి ఇంటికి వచ్చారు. క్లర్కుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు ఇలాంటి వారిపై దృష్టించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. లేనిపక్షంలో హైస్కూల్లో ఎదుటనే విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేసి కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని సస్పెండ్ చేపిస్తామని హెచ్చరించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# కర్నూలు జిల్లాను బాల్య వివాహాల, బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు**

**శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి**

**గ్రామ, వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, డ్రాప్‌అవుట్లపై నిరంతర నిఘా అవసరం**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా, బాల్య వివాహాల, బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో బాలల హక్కుల పరిరక్షణ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల సంక్షేమ కార్యక్రమాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజుతో పాటు కమిషన్ సభ్యులు చల్లా మధుసూదన్ రావు, డా. ధోని శ్రీనివాసమూర్తి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... 0 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల ప బాలబాలికల హక్కులను పరిరక్షించేందుకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పనిచేస్తోందన్నారు. కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సందర్శిస్తూ బాలల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బాలల సంక్షేమం కోసం విడుదలవుతున్న నిధులు, అమలవుతున్న పథకాల పురోగతిని ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా వారీగా సమీక్షిస్తున్నామని, అందులో భాగంగానే కర్నూలు జిల్లాలో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలలు ఆరోగ్యవంతంగా ఎదగాలని, నాణ్యమైన విద్యను అభ్యసించాలని, రక్షణతో కూడిన వాతావరణంలో జీవించాలని లక్ష్యంగా పెట్టుకుని కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నాయని తెలిపారు. ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో దేశాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అదే విధంగా భారత ప్రభుత్వం 2047 నాటికి స్వాతంత్ర్య శతాబ్ది సందర్భంగా భారత్‌ను అభివృద్ధి చెందిన అగ్రగామి దేశంగా తీర్చిదిద్దాలని సంకల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్య సాధన కోసం కృషి చేస్తోందని చెప్పారు. ఈ లక్ష్యాల సాధనలో నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారికి పౌష్టికాహారం, నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు కూడా అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ,నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు తల్లిదండ్రుల తర్వాత ఎక్కువ సమయం ఉపాధ్యాయుల వద్దనే గడుపుతారని, అందువల్ల విద్యాసంస్థలు, వసతి గృహాలు పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. హాస్టళ్లలో తాగునీరు, ఆర్.ఓ. ప్లాంట్లు, పారిశుధ్యం, క్రీడా సౌకర్యాలు, పరిశుభ్రమైన వసతి వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఐసీడీఎస్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, కార్మిక శాఖతో పాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. శాఖల మధ్య సమాచార లోపం లేకుండా సమగ్ర సమన్వయ వ్యవస్థ ఉంటే పిల్లలకు సంబంధించిన ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించవచ్చని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో బాల్య వివాహాలు ఇప్పటికీ ఆందోళన కలిగించే స్థాయిలో ఉన్నాయని పేర్కొంటూ, చట్టాన్ని తప్పించుకునేందుకు కొందరు పక్క రాష్ట్రాలకు వెళ్లి వివాహాలు జరిపిస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయని అన్నారు. అటువంటి వారిపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బాల్య వివాహాలపై నమోదయ్యే కేసులు సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తాయని, తద్వారా మరికొందరు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉంటారని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి, ప్రతి నెలా వాటి పనితీరును సమీక్షించాలని సూచించారు. గ్రామ స్థాయిలో జరిగే ప్రతి ఘటన జిల్లా స్థాయి అధికారులకు వెంటనే తెలిసేలా సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ ద్వారా అందే సమాచారాన్ని అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చైల్డ్ బెగ్గింగ్ ప్రస్తుతం ఒక మాఫియాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, చిన్నారులను అపహరించి లేదా కుటుంబాలను ప్రలోభపెట్టి భిక్షాటనకు వినియోగించే సంఘటనలు కొన్ని ప్రాంతాల్లో నమోదవుతున్నాయని తెలిపారు. ఈ సమస్య నిర్మూలనకు పోలీసు శాఖ కీలక పాత్ర పోషించాలని, జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తే చైల్డ్ బెగ్గింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు. బాలల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా, విద్యావంతుడిగా, సురక్షిత వాతావరణంలో ఎదిగేలా కృషి చేయడం ద్వారానే రాష్ట్ర, దేశ అభివృద్ధి లక్ష్యాలు సాకారమవుతాయని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, చైల్డ్ బెగ్గింగ్ వంటి సామాజిక సమస్యలను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా, బాల్య వివాహాలు లేని జిల్లాగా, బాల కార్మిక వ్యవస్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ పిలుపునిచ్చారు. కమిషన్ సభ్యుడు డా.ధోని శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ... పౌష్టికాహార లోపం నివారణపై ప్రత్యేక దృష్టి దేశంలో పౌష్టికాహార లోపం అధికంగా ఉన్న జిల్లాల్లో కర్నూలు కూడా ఒకటని పేర్కొంటూ, ముఖ్యంగా మద్దికెర, చిప్పగిరి, ఆస్పరి తదితర మండలాల్లో జింక్, ఐరన్ లోపం అధికంగా ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాల సంజీవని కార్యక్రమం రాయలసీమ జిల్లాల్లో ఆలస్యంగా అమలవుతోందని, దీనిపై సంబంధిత ఏజెన్సీలు వివరణ ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును బలోపేతం చేయాలని, అంగన్‌వాడీ హాజరు పట్టికల్లో నమోదు చేసిన పిల్లలందరూ తప్పనిసరిగా కేంద్రాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీడీపీవోలు ప్రతి 15 రోజులకు ఒకసారి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి సేవల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. సూపర్వైజర్లు నెలలో 25 రోజులు నేను వాడి కేంద్రాలను పరిశీలించి పర్యవేక్షణ పెంచాలని సూచించారు పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సంఖ్యను పెంచాలని, ఆర్.ఓ. ప్లాంట్లు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రాప్‌అవుట్లను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని, బాల్య వివాహాల నివారణతో పాటు డ్రాప్‌అవుట్ల నియంత్రణలో గ్రామస్థాయి కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నందవరం మండలం హాలహర్వి గ్రామంలో 150 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని వార్తలు వచ్చాయని, అక్కడ అదనపు ఉపాధ్యాయులను వెంటనే నియమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అనీమియా ముక్త భారత్, ఐరన్‌ఫోలిక్ యాసిడ్ పంపిణీ, మిషన్ ఇంద్రధనుష్ వంటి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రతి 15 రోజులకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన పోషకాహారం, వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో టీనేజ్ గర్భధారణ (ౡవవఋస్త్రవ ౢాతీవస్త్రఋఅఎఎ) కేసులు దేశవ్యాప్తంగా అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో కర్నూలు కూడా ఒకటిగా ఉండడం ఆందోళనకరమని, వీటి నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సూచించారు. బాల్య వివాహాల నివారణ, బాలికల ఆరోగ్య పరిరక్షణ, విద్యాభ్యాసం కొనసాగింపు వంటి అంశాలపై గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో చిన్నారులను భిక్షాటనకు వినియోగిస్తున్న ఘటనలు అధికంగా ఉన్నాయని పేర్కొంటూ, 30 రోజులలోపు చైల్డ్ బెగ్గింగ్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పోలీసు శాఖ, కార్మిక శాఖ, సంబంధిత స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జీవోలు) సంయుక్తంగా కమిటీలు ఏర్పాటు చేసి సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. భిక్షాటనలో ఉన్న ప్రతి చిన్నారిని గుర్తించి, వారికి అవసరమైన పునరావాసం, విద్య, సంరక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బాల కార్మికుల నిర్మూలనపై కార్మిక శాఖ మరింత దృష్టి సారించాలని పేర్కొంటూ, జిల్లాలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. చిన్నారులు పనిలో ఎందుకు చేరాల్సి వస్తుందో వారి కుటుంబ పరిస్థితులను అధ్యయనం చేసి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. 202526 సంవత్సరంలో ఇప్పటివరకు 25 మంది బాల కార్మికులను రక్షించి, రూ.82 వేల వరకు జరిమానాలు విధించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొంటూ, ఈ చర్యలను మరింత విస్తరించాలని సూచించారు. లేబర్, పోలీసు, ఇతర అమలు శాఖల సంయుక్త తనిఖీలను నిరంతరం కొనసాగించి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల అధికారులు జీవో నెం.46లో పేర్కొన్న నిబంధనల ప్రకారం వసతి గృహాల్లో రాత్రి బస చేయాలన్నారు. ఇకపై ప్రతి అధికారి నిర్దేశించిన మేరకు తప్పనిసరిగా వసతి గృహాల్లో బస చేయాలని, తద్వారా అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రత్యక్షంగా తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుందని ఆదేశించారు.

జాతీయ బాలికల పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి బాలికల వసతి గృహంలో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అవసరమైన చోట మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు , ఇతర భద్రతా సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. మరుగుదొడ్లు తక్కువగా ఉన్న వసతి గృహాల్లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులను వినియోగించి వెంటనే అదనపు టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే హెచ్‌పీవీ (ౡూఎ) వ్యాక్సినేషన్‌ను అర్హులైన విద్యార్థినులకు 100 శాతం పూర్తి చేయాలని వైద్య, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) విద్యార్థులు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో "షైనింగ్ స్టార్స్"గా ఎదగడానికి కృషి చేసిన అధ్యాపకులను కమిషన్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అదే సమయంలో ఆలూరు మండలం అరికెర గ్రామంలోని వసతి గృహంలో చోటుచేసుకుంటున్న కొన్ని అవాంఛనీయ సంఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరోగ్య శాఖకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్లు ఎల్లప్పుడూ పని చేసే స్థితిలో ఉండేలా నిర్వహణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో నమోదైన పోక్సో కేసుల సంఖ్య, వాటి దర్యాప్తు, విచారణ పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి పాఠశాల, వసతి గృహంలో పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా రాబోయే 30 రోజులలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మరో చల్ల మధుసూదన్ రావు మాట్లాడుతూ విద్యార్థుల రవాణా భద్రత దృష్ట్యా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌ను నిరంతరం తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**కలెక్టర్ చొరవను అభినందించిన కమిషన్** దేవనకొండ మండలంలోని ఒక పాఠశాలకు సమస్య వార్తల్లో రావడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి 24 గంటల్లోనే రూ.16 లక్షలు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం అభినందనీయమని, కమిషన్ తరపున జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, పోలీసు, మహిళా శిశు సంక్షేమ, విద్య, వైద్య ఆరోగ్య, కార్మిక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## బాలల భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై నాణ్యమైన సేవలు అందించాలి

**స్కానింగ్ కేంద్రం, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీలు**

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** బాలల హక్కుల పరిరక్షణ, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని, బాలలకు సేవలందిస్తున్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థ చట్టబద్ధమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు డా. ధోని శ్రీనివాసమూర్తి, చల్లా మధుసూదనరావులతో కలిసి నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న అశోక్ స్కానింగ్ కేంద్రం, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మాతాశిశు సంరక్షణ విభాగం, కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలోని దామోదరం సంజీవయ్య బాలసదనంలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సేవలు, రికార్డులు, నిర్వహణ తీరును పరిశీలించారు.స్కానింగ్ కేంద్రంలో రికార్డుల పరిశీలన ప్రతి మూడు నెలలకు తనిఖీలు తప్పనిసరి మొదటగా నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న అశోక్ స్కానింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషన్ చైర్‌పర్సన్, జిల్లా వ్యాప్తంగా ఎన్ని స్కానింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయంటూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ప్రశ్నించారు. దీనికి స్పందించిన అధికారులు జిల్లాలో 278 స్కానింగ్ కేంద్రాలు, కర్నూలు నగరంలో 208 కేంద్రాలు పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రతి స్కానింగ్ కేంద్రాన్ని సంబంధిత అధికారులు మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. రోజుకు నిర్వహించే స్కానింగ్‌ల సంఖ్య, నమోదు విధానం, ఆన్‌లైన్ రికార్డులు, లైసెన్సుల నిర్వహణ, సంబంధిత పత్రాలను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ కేసులు గుర్తించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్1098కు సమాచారం అందించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. (ౡజూచీఱ) చట్టం, పోక్సో (ౡూజూూ) చట్టం నిబంధనలపై వైద్యులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాటిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

**పిల్లలకు మెరుగైన వైద్యం పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి** అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మాతాశిశు సంరక్షణ విభాగాన్ని సందర్శించి ఎస్ఎన్‌యూ1, ఎస్ఎన్‌యూ2, పౌష్టికాహార పునరావాస కేంద్రంలను పరిశీలించారు. చికిత్స కోసం ఏ ప్రాంతాల నుంచి రోగులు వస్తున్నారంటూ ఆరా తీయగా, అనంతపురం, నంద్యాల జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతం నుంచి కూడా చిన్నారులు చికిత్స కోసం వస్తున్నట్లు అధికారులు వివరించారు. కొంతమంది చిన్నారులు తక్కువ బరువుతో ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న చైర్‌పర్సన్, తల్లిదండ్రులకు సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి అక్కడ అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకునేలా చూడాలని తల్లులకు సూచించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని, వైద్యంలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**బాలసదనంలో వసతులు, ఆహార నాణ్యతపై పరిశీలన** తదుపరి కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలోని దామోదరం సంజీవయ్య బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు నివసించే గదులు, పడక గదులు, స్టోర్‌రూమ్, స్టాక్ రిజిస్టర్, ఇతర నిర్వహణ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అవసరమైన సరుకుల వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. బాలసదనంలో పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో దేశభక్తి, విలువలు పెంపొందించాలి ఈ సందర్భంగా బాలసదనంలోని విద్యార్థులతో చైర్‌పర్సన్, కమిషన్ సభ్యులు ఆత్మీయంగా ముచ్చటించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణతో ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే యోగాసనాల ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, ప్రతిరోజూ వ్యాయామం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. విద్యార్థులు తమకు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రల పుస్తకాలు, కథల పుస్తకాలు, యోగాపై పుస్తకాలు అందించాలని కోరగా, వారి అభ్యర్థనను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, భద్రత వంటి అంశాల్లో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి పిల్లలకు ఉత్తమ సేవలు అందించాల్సిన బాధ్యత అందరిదని ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, డిఎంహెచ్వో (ఇంచార్జి) డాక్టర్ భాస్కర్, జి.జి.హెచ్. సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ డాక్టర్ జఫ్రుల, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శారద పాల్గొన్నారు.



## మహిళా హోంగార్డుకు రూ.15 వేల ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయ చెక్కు అందజేత

**సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హోంగార్డ్స్ ఎక్స్‌గ్రేషియా నిధి నుంచి మంజూరైన రూ.15 వేల ఆర్థిక సహాయ చెక్కును కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ మహిళా హోంగార్డు మౌనిక కు బుధవారం అందజేశారు. మహిళా హోంగార్డు రాఘవేంద్రమ్మ ఇటీవల మృతి చెందారు. కారుణ్య నియామకం కింద ఆమె కుమార్తె మౌనికకు హోంగార్డు ఉద్యోగం కల్పించారు.రాఘవేంద్రమ్మ మరణానంతరం హోంగార్డ్స్ ఎక్స్‌గ్రేషియా నిధి నుంచి మంజూరైన రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని ఆమె కుమార్తె మౌనికకు అందజేశారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ కె.వి.వి.ఎస్.వి. ప్రసాద్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) ఎస్. పోతుల రాజు, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.




## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ ని కర్నూలు నగరంలోనిఅతిథి గృహంలో కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ,యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ,జిల్లా మాజీ అధ్యక్షులు నిలకంఠ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్టే లక్ష్యంగా విస్తృత వాహనాలు తనిఖీ

### సరైన పత్రాలు లేని వాహనాలకు ఫైన్, జరిమానా

### మైనర్ యువకులకు వాహనాలు ఇవ్వకూడదని సూచన

### రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్సై మధుసూదన



**శిరివెళ్ల::(నంది పత్రిక)**రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్టె లక్ష్యంగా చీఎ 40 జాతీయ రహదారిపై విస్తృత వాహనాలు తనిఖీలు చేపట్టిన శిరివెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదనరావు..ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ,నెంబర్ ప్లేటు లేకుండా, మాద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.నూతన చట్టాలను వాహనదారులు నిబంధనలను పాటిస్తూ, వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనం, త్రీ, ఫోర్ , సిక్స్ వాహనదారులు సంబంధించిన పత్రాలు ఎప్పుడు వెంటే ఉంచుకొని ప్రయాణం చేయాలన్నారు. వాహనాలు నడుపుతున్న మైనర్లను ఆపి తనిఖీలు నిర్వహించి, మైనర్ తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకనుండి వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై మధుసూదన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 22 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో 1 జులై ( నంది పత్రిక )** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 22,13,716 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్తోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 22 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 22 లక్షల 13 వేల 716 రూపాయలను చెక్కుల రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్ది కాలంలోనే 3 కోట్ల 52 లక్షల రూపాయలను 477 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు .. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దస్తగిరి , సురేష్ కుమార్, మూలమట్టం చైర్మన్ పసుపులేటి నారాయణ, గోవింద నాయుడు, మండ్ల గుర్రప్ప, పెద్ద కొట్టాల రాజేష్, జాకీర్, ఓబుల్ రెడ్డి, వీర సింహారెడ్డి, చెన్నయ్య మరియు వార్డు ఇన్చార్జిలు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## వెంకటరామ చెట్టియార్ల కృష్ణ చెట్టియార్ చిత్రాలను చుక్కల చిత్రలేఖనం





**నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (నంది పత్రిక ):**కరుర్ వైశ్య బ్యాంక్ స్థాపకుల దినోత్సవం సందర్భంగా, ఎం.ఏ. వెంకటరామ చెట్టియార్ మరియు అతి కృష్ణ చెట్టియార్‌లకు గౌరవసూచకంగా, పెన్నుతో 'డాట్ ఆర్ట్' (చుక్కల చిత్రలేఖనం) చిత్రాలను డి.మాణిక్యారావు రూపొందించారు.దాదాపు రెండు గంటల సమయం పట్టిందని అన్నారు.పలువురు ఉద్యగులు అభినందించారు.

# ఏ కోడూరులో సహకార సమృద్ధి సమావేశం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 1** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సహకార సమృద్ధి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సహకార బ్యాంకు నంద్యాల జనరల్ మేనేజర్ శివలీల మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారానే రైతు సంక్షేమం గ్రామీణ అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు సహకార సంఘ సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సమావేశ అనంతరం రైతులకు ఉచిత వైద్యాన్ని నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బ్రాంచ్ మేనేజర్ హుస్సేన్ బాషా, ఏపీ కాబ్ డిపిడిఎం రంగనాథ్ నాబార్డ్ డి డి ఎం కార్తీక్, సబ్ డివిజనల్ కో-ఆపరేటర్ ఆఫీసర్ సుబ్బలక్ష్మి, డివిజనల్ సహకార అధికారి రుక్సానా బేగం, సీఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు




# బనగానపల్లెలో సీఎం చంద్రబాబు పర్యటనపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష



జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి స్థల పరిశీలన చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల బ్యూరో/బనగానపల్లె జూలై 01(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేపథ్యంలో ఆర్ & బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షెరాన్‌లతో కలిసి మంత్రి బనగానపల్లెలో క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేశారు.. అనంతరం సీఎం పర్యటనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన భద్రత చర్యలు, ఏర్పాట్లపై బనగానపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**భారీ బహిరంగ సభకు స్థల పరిశీలన** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ బహిరంగ సభకు అనువైన స్థలాన్ని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షెరాన్ కలిసి స్వయంగా పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేని విధంగా స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి బనగానపల్లె నియోజకవర్గానికి రానుండటంతో భారీగా తరలివచ్చే ప్రజానీకానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష**

అనంతరం బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా అధికార యంత్రాంగంతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన



ముందస్తు ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళికపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

సీఎం సభకు సంబంధించిన ప్రజా వేదిక, హెలిపాడ్ ఏర్పాటుపై చర్చించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సమీక్షించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సక్రమంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే సహకార సంఘాల లక్ష్యం

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య. ఘనంగా సహకార సంఘాల వారోత్సవ వేడుక.

**నందికొట్కూరు జులై 1( నంది పత్రిక )** రైతుల అభివృద్దె సహకార సంఘాల లక్ష్యమని, సహకార సంఘాల వ్యవస్థ బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, సహకార సంఘాల లో రైతులకు అందుతున్న ప్రోత్సాహకర ప్రభుత్వ సేవలపై రైతులకు మరింత అవగాహన కల్పించి సహకార సంఘాల బలోపేతానికి, రైతన్నల అభివృద్ధి కృషి చేయాలని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు సహకార సంఘాల సొసైటీ అధ్యక్షులు ఎస్ మూర్తు జావలి అధ్యక్షతన బ్రాహ్మణ కొట్కూరు సొసైటీ చైర్మన్ మద్దూర్ హరి సర్వోత్తమ రెడ్డి, పగిద్యాల సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, జూపాడు బంగ్లా మరియు మిడ్తూర్ మండల సొసైటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో సహకార సంఘాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, సహకార సంఘాల జిల్లా అధికారి రామాంజనేయులు, రుక్సాన బేగం, ఏ డి ఏ గిరీష్ హాజరయ్యారు . కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సహకార సంఘాల బలోపితంతో రైతన్నల అభివృద్ధి కోసం అనేక ప్రోత్సాహకర కార్యక్రమాలు నిర్వహించి కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజవర్గ పరిధిలో 11 సహకార సంఘాలు ఉన్నాయని ప్రతి సంఘం ద్వారా రైతన్నలకు రుణాలు, ఎరువులు, విత్తనాల కొనుగోలు లాంటి ప్రభుత్వ పారదర్శకతతో కూడిన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతన్నలకు సొసైటీ ద్వారా ఇచ్చే రుణాలు మరింతగా పెంచాలని, రైతులకు ఇచ్చిన రుణాలకు ఏ విధంగా వడ్డీ వసూలు చేస్తామో అదేవిధంగా రైతు మూలధన పెట్టుబడి కి వడ్డీ చెల్లింపులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ మహిళల సాధికారత మరియు సూక్ష్మ పరిశ్రమలలో సహకార సంఘాల ద్వారా

తక్కువ వడ్డీ రుణాల, ప్రోత్సాహకర పథకాలపై రైతన్నలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులకు సూచించారు. అనంతరం సొసైటీ కార్యాలయ ఆవరణలో అధికారులు సొసైటీ చైర్మన్ ల తో కలిసి ఎమ్మెల్యే జయసూర్య మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సహకార సంఘం సీఈవో లు మొల్ల రబ్బాని, అశోక్, ఖాజాముద్దీన్, చంద్రశేఖర్ గౌడ్, టిడిపి పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కారు రూపంలో వచ్చిన మృత్యువు

### ఇద్దరు దుర్మరణం, మరొకరి పరిస్థితి విషమం





**రుద్రవరం ప్రతినిధి జులై 1 (నందిపత్రిక):** రుద్రవరం మండలంలోని నరసాపురం గ్రామం వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆళ్లగడ్డ వైపు నుంచి అతివేగంగా దూసుకొచ్చిన కారు, కళ్యాణ మండపం నుంచి బయటకు వస్తున్న మోటార్ సైకిళ్లను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి నంద్యాలలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సిరివెళ్ల మండలం ఖాదరబాదర గ్రామానికి చెందిన బండి కృష్ణ (45), ఆర్. నాగులవరం గ్రామానికి చెందిన ఎద్దుల నరసింహ (22) మరణించగా, ఖాదరబాదర గ్రామానికి చెందిన మద్దిలేటి, కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రుద్రవరం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రైతుల ఆర్థిక పురోభివృద్ధికి సొసైటీలు దోహదపడతాయి... చైర్ పర్సన్ హేమలత.

**రుద్రవరం ప్రతినిధి జులై 1 (నంది పత్రిక):** వ్యవసాయ రైతుల ఆర్థిక పురోభివృద్ధికి సహకార సొసైటీలు ఎంతో దోహదపడతాయని సొసైటీ చైర్పర్సన్ హేమలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ కేంద్రంలో సహకార సంఘం వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో 70 మంది విద్యార్థులకు వైద్య సేవలను అందించారు. అనంతరం సొసైటీ చైర్మన్ హేమలత అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవసాయ రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సొసైటీలు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందించే పథకాలను సంక్షేమాలను వివరించారు. సొసైటీల బలోపేతాలను గురించి రైతులలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పార్థసారధి రెడ్డి ,లింగారెడ్డి . నియోజకవర్గ కో-ఆపరేటివ్ ఎస్ డి ఐ సి ఓ నాగరాజు, ఇన్స్పెక్టర్ ప్రకాష్ ,ఫణీంద్ర ,దీపక్. కార్యనిర్వాహణాధికారి భాస్కర్, సొసైటీ సిబ్బంది పలువురు రైతులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం.

### శ్రీనివాసపురం గ్రామంలో ఘనంగా బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ:

### కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు



**నంద్యాల సిటీ బ్యూరో జులై 1 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల పరిధిలోని యాళ్లూరు మజరా శ్రీనివాసపురం గ్రామంలో బుధవారం రాజకీయ సందడి నెలకొంది. బెక్కం నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు మధుగోపాల్ అధ్యక్షతన గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు, కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షుడు రామకృష్ణ, బీజేపీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, బహిరంగ సభను ఏర్పాటు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ ఈ సభను నిర్వహించామని నంద్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో కార్యకర్తలకు,ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.విశ్వ గురువు ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకింటేసుకొని వెళుతున్నామని అన్నారు.దేశంలో,రాష్ట్రంలో నేషనల్ హైవే లు రావడంతో అభివృద్ధి ముందుకు సాగిపోతుందన్నారు.దేశంలో అన్ని వర్గాలకు మంచి చేసేవిధంగా ఎన్నో కంపెనీలు రావడంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.రాష్ట్రానికి నేషనల్ హైవే లతో పాటు రైల్వే ప్రాజక్టులు వస్తుండడంతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.ప్రపంచదేశాలు సైతం భారతదేశం వైపు చేసేవిధంగా మోదీ చేస్తున్నారన్నారు.అభివృద్ధి చూడాలంటే బిజెపి ప్రభుత్వంలోనే జరుగుతుందని అన్నారు.

**కేంద్ర పథకాలతోనే ప్రగతి సాధ్యం** ఈ సభలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, తద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేయవచ్చని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర నిధుల ద్వారానే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందన్నారు.

**తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు** ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస, బీజేపీ నాయకులు బెక్కం నాగేశ్వారెడ్డి, రవీంద్ర, కాశెట్టి చంద్రశేఖర్, మధుగోపాల్ లతో పాటు పలువురు గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ అనంతరం స్థానిక సమస్యలపై నాయకులు ప్రజలతో చర్చించారు.





# ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ ఎం.రవిబాబు బాధ్యతల స్వీకరణ



**భీమవరం బ్యూరో చీఫ్ జులై 1 నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ ఎం.రవిబాబు బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ జి.గీతాబాయి పదోన్నతి పొంది వైద్య, ఆరోగ్య సేవల ప్రాంతీయ సంచాలకులు (ఆర్‌డీఎంహెచ్ఎస్) గా కడప ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ కావడంతో, ఆమె స్థానంలో డాక్టర్ ఎం.రవిబాబుకు ప్రభుత్వం ఇన్చార్జ్ డీఎంహెచ్ఓగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ప్రస్తుతం జిల్లా క్షయ నివారణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.రవిబాబు, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భీమవరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, కార్యక్రమాల నిర్వాహకులు, కార్యాలయ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ ఎం.రవిబాబు మాట్లాడుతూ, జిల్లాలో ప్రజారోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడం, ప్రభుత్వ వైద్య, ఆరోగ్య సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరవేయడం, తల్లి-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ, క్షయవ్యాధి నిర్మూలన, వ్యాధి నిరోధక కార్యక్రమాలు, ప్రాథమిక ఆరోగ్య సేవల బలోపేతం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, పట్టణ, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు అందుబాటులో, పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన వైద్య సేవలను అందించేందుకు అన్ని స్థాయిల వైద్యాధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. జిల్లాలో ఆరోగ్య సూచికలను మరింత మెరుగుపరచడం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, నివారణాత్మక ఆరోగ్య సేవలను విస్తృతంగా అమలు చేయడం, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడం తన ప్రాధాన్యతగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, వైద్యాధికారులు అందరూ సమిష్టిగా పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో బీసీ గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 8వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### జూలై 8న బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం, బ్యూరో చీఫ్ జూలై 1, నంది పత్రిక:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 5, 6, 7, 8వ తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు వారు ఎంపిక చేసుకున్న గురుకుల పాఠశాలలో జూలై 2 నుండి జూలై ఆరు వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 8వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి 11.30 గంటల వరకు సంబంధిత గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష 50 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను జూలై 9న విడుదల చేస్తారని, జూలై 10న నరసాపురం బాలికల గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించి, విద్యార్థులు సాధించిన మార్కులు, అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా సీట్లను కేటాయిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత గురుకుల పాఠశాలలను సంప్రదించాలన్నారు.

నరసాపురం (నక్కావారిపేట వద్ద) బాలికలు 98665 59627
వేములదీవి (నరసాపురం స్టేషన్‌పేట వద్ద) మత్స్యకార బాలురు 91216 15923
పాలకొల్లు (బ్రాడీపేట బైపాస్ దగ్గర) బాలురు 63035 20949
పెనుగొండ (పోడూరు వద్ద) బాలురు 63051 27122
తాడేపల్లిగూడెం (పెదతాడేపల్లి బైపాస్ దగ్గర) బాలురు 94927 30628
ఏలూరు (వంగూరు రోడ్, చొదిమెళ్ళ దగ్గర) బాలికలు 99595 51105
కొవ్వూరు (వాడపల్లి దగ్గర) బాలురు 99486 43389
గోపాలపురం (సీతంపేట, జంగారెడ్డిగూడెం దగ్గర) బాలికలు 82470 58710 అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు అందుబాటులో పరిపాలన

### సమస్యల పరిష్కారానికి జూలై 3న ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్: జూలై 1, నంది పత్రిక.** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో రెండవ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని జూలై 3న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొదటి ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని భీమవరం మున్సిపల్ కార్యాలయంలో జూన్ 12న నిర్వహించడం జరిగిందని తెలిపారు. భీమవరం చిన్నఅమిరం పంచాయితీ కార్యాలయం ప్రాంగణంలో జూలై 3వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి శుక్రవారం ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆచంట నియోజకవర్గంలో నాలుగు విడతలుగా నిర్వహించిన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, అందిన వినతులను పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అదే విధంగా భీమవరం నియోజకవర్గంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజల సమస్యలపై అక్కడికక్కడే స్పందించి తగిన సూచనలు, చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే అన్ని శాఖల అధికారులు ఉదయం 9.30 గంటలకే భీమవరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం, సమయ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.



# ఎస్ఐఆర్' ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను నూరు శాతం పూర్తి చేయాలి

### అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా ఉండకూడదు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 1 నంది పత్రిక** జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను బూత్ లెవల్ అధికారులు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ పురోగతిపై బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గూగుల్ మీట్ ద్వారా డీఆర్వో, ఆర్డీవోలు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు నూరు శాతం పంపిణీ చేయాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాల్లోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను ఎలాంటి జాప్యం లేకుండా డిజిటలైజేషన్ చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఫారాలు నింపే సమయంలో ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసి, పూర్తి వివరాలతో ఫారాలను సమర్పించేలా బీఎల్వోలు సహకరించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌లో పూర్తి స్థాయి ప్రగతి సాధించాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో వెనుకబడిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి బీఎల్వో వద్ద మ్యాపింగ్, డిజిటలైజేషన్ శాతం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటర్ల జాబితాతో పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పాత ఓటర్ల జాబితాలో ఉన్న ఓటరు ప్రస్తుతం ఆ చిరునామాలో లేకపోతే వారి కొత్త చిరునామా వివరాలను సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నూరు శాతం పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేసి, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని అధికారులకు సూచించారు. అలాగే నేషనల్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ పోర్టల్‌లో జిల్లాకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి, నూరు శాతం పురోగతి సాధించేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్వో, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, బీఎల్వోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరిలో రూ.96.06 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్: జూలై 1, నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలో 2,20,625 మంది లబ్ధిదారులకు రూ.96.06 కోట్ల విలువైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను బుధవారం పంపిణీ చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. భీమవరం పట్టణంలోని 26వ వార్డు బ్యాంక్ కాలనీ2లో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రతి నెలా పింఛన్లు సకాలంలో అందుతున్నాయా, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అని ఆరా తీశారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ అందుతోందని, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావడం లేదని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పింఛన్ అందుకున్న వృద్ధురాలు జి.అచ్చయమ్మ ఇంటిని సందర్శించిన జాయింట్ కలెక్టర్ అక్కడ తాగునీటి సరఫరా, నీటి నాణ్యతను పరిశీలించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐ.వెంకట్రావుకు పింఛన్ అందజేస్తూ పింఛన్ సొమ్మును ఎలా వినియోగిస్తున్నారో, కుటుంబ సభ్యులు బాగా చూసుకుంటున్నారా, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకున్నారు. అనంతరం అదే ప్రాంతంలోని మురుగు కాలువలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కాలువల శుభ్రతపై శానిటేషన్ సెక్రటరీని ప్రశ్నించారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రత్యేక డంపింగ్ పాయింట్ ఏర్పాటు చేసి, ప్రజలు అక్కడే చెత్త వేయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది వచ్చిన తర్వాత మాత్రమే చెత్తను అప్పగించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, ఏపీవో ఎం.శ్రీనివాస ప్రసాద్, వీఆర్వో హారిక, వెల్ఫేర్ అసిస్టెంట్, ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ, శానిటేషన్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



# సేవా దృక్పథం, క్రమశిక్షణతో అందరికీ ఆదర్శంగా నిలిచిన డీఆర్ఓ భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి

### పదవీ విరమణ అభినందన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ప్రశంసలు

### 'సరళ రామాయణం' గ్రంథావిష్కరణ



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 1, నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా రెవిన్యూ అధికారి భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా భీమవరంలోని ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డీఆర్ఓ భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, డీఆర్ఓగా తన సాధారణ పరిపాలనా బాధ్యతలతో పాటు ఎన్నికలు, జనగణన, వివిధ ప్రవేశ పరీక్షల నిర్వహణ వంటి అత్యంత కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా యంత్రాంగానికి విశేష సేవలు అందించారని అన్నారు. ఉద్యోగ జీవితమంతా మృదుస్వభావంతో, అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి సహోద్యోగులు, అధికారుల ప్రశంసలు పొందారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు సాహిత్యాభిరుచిని పెంపొందించుకోవడం విశేషమని పేర్కొంటూ, డీఆర్ఓగా విధులు నిర్వహిస్తూనే 'సరళ రామాయణం' గ్రంథాన్ని రచించడం అభినందనీయమని జాయింట్ కలెక్టర్ కొనియాడారు. ప్రతి ఉద్యోగి తన విధులతో పాటు తనకు ఇష్టమైన అభిరుచిని హాబీగా కొనసాగిస్తే వ్యక్తిత్వ వికాసంతో పాటు జీవనశైలి మరింత ఉత్తమంగా ఉంటుందని సూచించారు. రెవెన్యూ శాఖలో భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి రచించిన 'సరళ రామాయణం' గ్రంథాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం డీఆర్ఓ దంపతులను దుశాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, సూర్యారావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రసంగిస్తూ డీఆర్ఓ భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి సేవలను ప్రశంసించారు. వారి పరిపాలనా నైపుణ్యం, సహృదయత, సహోద్యోగులతో మమేకమయ్యే స్వభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం అధికారులు, సహోద్యోగులు, కుటుంబ సభ్యులు డీఆర్ఓకు శాలువా కప్పి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డీఆర్ఓ భీమిరెడ్డి శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ, తన ఉద్యోగ జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. సుదీర్ఘ సేవా కాలంలో తనకు అండగా నిలిచిన జిల్లా యంత్రాంగం, ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో అందరి నుంచి లభించిన సహకారం, ఆప్యాయతను జీవితాంతం మరువలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ శాఖ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# భూ రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో ఎల్‌పీఎం నంబర్ల ఆధారంగానే భూముల రిజిస్ట్రేషన్లు

### ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి బుధవారం ప్రత్యేక సదస్సులు నిర్వహించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం: బ్యూరో చీఫ్ జూలై 1, నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలో భూ రీ-సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో మాత్రమే కొత్తగా కేటాయించిన ఎల్‌పీఎం నంబర్ల ఆధారంగా భూముల రిజిస్ట్రేషన్లు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఆస్తి వివరాల నకళ్లు జారీ చేసే ప్రక్రియకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై వస్తున్న వార్తల నేపథ్యంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్ నుంచి జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో భూముల రిజిస్ట్రేషన్లు సర్వే నంబర్ల ఆధారంగా నిర్వహించేవారని, ప్రస్తుతం భూ రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో మాత్రమే కొత్తగా కేటాయించిన ఎల్‌పీఎం నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేపడుతున్నామని తెలిపారు. రీ-సర్వే పూర్తికాని గ్రామాల్లో యథావిధిగా సర్వే నంబర్ల ఆధారంగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. సర్వే నంబర్ల స్థానంలో ఎల్‌పీఎం నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ శాఖ మార్కెట్ విలువ ను రూపొందించి కంప్యూటరీకరణ చేపడుతోందని తెలిపారు. భూముల విలువను కొత్తగా కేటాయించిన ఎల్‌పీఎం నంబర్ల ఆధారంగానే నిర్ణయిస్తున్నట్లు వివరించారు. భూ రీ-సర్వే, ఎల్‌పీఎం నంబర్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అపోహలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల భూమి రికార్డుల నకళ్లు జారీకి సంబంధించి వార్తాపత్రికల్లో ప్రచురితమవుతున్న ప్రతికూల కథనాలపై వాస్తవాలను ప్రజలకు తెలియజేసే విధంగా తగిన వివరణ విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రిజిస్ట్రార్ టి.ప్రసాద్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ ఎన్.మాధవి, జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (నంది పత్రిక):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. యాకుబ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ శివారులోని శ్రీ వాసవి వృద్ధాశ్రమం నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయబాబు, డాక్టర్ నర్మద, డాక్టర్ నెరవాటి అరుణకుమారిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సి రాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘ నాయకులు నాగేశ్వర రెడ్డి, రాయల్ పబ్లిక్ స్కూల్ అధినేత ఇషాక్ వలి, వాసవి వృద్ధాశ్రమ నిర్వాహకులు కాల్వ సత్యనారాయణ, ఆర్ ఎంపీ వైద్యులు మహేష్, శ్రీనివాసులు, ఫాజిల్, సల్మాన్, అర్షద్, ల్యాబ్ మహేష్ పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com